## పైప్‌లైన్ ప్రారంభిస్తున్న ఎంపీపీ

**విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం:** మండల కేంద్ర పరిధిలోని సోమి రెడ్డి పల్లె సచివాలయం-1 పరిధిలో ఉన్న పోలేరమ్మ నగర్‌కు నీటి సమస్య ఉండడంతో నూతనంగా పైప్‌లైన్ మోటార్ ఏర్పాటు చేసి ఆ కాలనీ వాసులకు నీరును కుళాయిల ద్వారా ఏర్పాటు చేసి పైప్‌లైన్‌ను స్థానిక సర్పంచ్ రామయ్య, ఎంపీపీ వీరనారాయణ రెడ్డిలు కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా నీరు అందకపోవడంతో ప్రత్యేకంగా పైప్‌లైన్ ఏర్పాటుచేసి నీటిని కాలనీ వాసులకు అందించడం, గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆయన అనుమతితో పైప్‌లైన్ ఏర్పాటుచేసి కాలనీ వాసులకు నీరు అందించడం జరిగిందని అన్నారు. కాలనీ వాసులు కూడ సిమెంట్ రోడ్డు, మౌళిక సదుపాయా లపై ఎంపీపీ దృష్టికి తేవడంతో సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు, వైకాపా నాయకులు, సచివాలయం కన్వీనర్ జోగయ్య, వార్డు సభ్యులు నాగార్జున నాయుడు, చెన్నారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు

**విశాలాంధ్ర-లింగాల:** ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు చేరుతున్నా యని మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున అన్నారు. లింగాల మండలం మురారిచింతల గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సంక్షేమ పథకాలకు ప్రభుత్వ సేవలకు ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారిని కూడా ప్రభుత్వ పథకాలల్లో భాగస్వాములు చేయాలన్న ఉద్దేశంతో సీఎం జగన్ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశార న్నారు. ప్రభుత్వ అధికారులను ప్రజల ఇంటి వద్దకే పంపించడం జరిగిందన్నారు. కార్యక్రమం ద్వారా అర్హత కలిగిన వారందరికీ న్యాయం జరుగుతుందన్నారు. తహశీల్దార్ లక్ష్మినారాయణ, ఎంపీడీఓ సురేంద్రనాథ్ లబ్దిదారులకు ధ్రువీకరణ పత్రాలను అంద జేశారు. కార్యక్రమంలో సర్పంచు షాహీరా, ఉపసర్పంచు సంతోష్‌రెడ్డి, గుణకన పల్లె సర్పంచు రఫీ, ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ శేఖర్, జగనన్న సురక్ష కన్వీనరు నాగేంద్రనాథ్‌రెడ్డి, సచివాలయాల కన్వీనరు బాబాహుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## నాపరాయి కార్మికులకు సౌకర్యాలు కల్పించండి

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** ఎర్రగుంట్ల ప్రాంతం లోని నాపరాయి కార్మికులకు ప్రభుత్వం ఈఎస్ఐ, ఈపీఎఫ్‌తో పాటు రూ.3 వేల పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక కడప రోడ్డులోని మార్కెట్‌యార్డు ప్రాంగణంలో నాపరాయి గని, పాలీష్ మిషన్ కార్మికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా నాపరాయి కార్మికులకు ప్రమాద బీమా రూ.5లక్షలు, సహజ మరణానికి రూ.2లక్షలు, వివాహ కానుక కింద రూ.లక్ష, ప్రసూతి కాన్పుకు రూ.30వేలు, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కార్మికులకు నెలకు రూ.5వేల చొప్పున ఇవ్వాలనే నినాదంతో కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రమ కోర్చి బండలను కరిగిస్తున్న శ్రామికులకు తగిన వేతనాలు కరువయ్యా యని ఆవేదన వ్యక్తం చేశారు. కడప స్లాబ్ పేరుతో అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన నాపరాయి కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్‌బాషతో పాటు ఎస్.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో నేటి నుంచి అడ్మిషన్లు ప్రారంభం

**విశాలాంధ్ర-వేంపల్లె:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ కళాశాలలో చేరే సమయం రానే వచ్చింది. ఈ దశలో వైఎస్సార్ జిల్లా వేంపల్లె ట్రిపుల్‌ఐటీ కళాశాలలో విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియకు ఏర్పాటు కూడా పూర్తిచేశారు. శుక్రవారం నుంచి మొదటి సంవత్సరం విద్యార్థులకు అడ్మిసన్లు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు డైరెక్టరు సంధ్యారాణి తెలిపారు. ఆమె మాట్లాడుతూ కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అన్ని వసతులు కల్పించామన్నారు. ఈ కౌన్సెలింగ్ ప్రక్రియకు చాన్సులర్ ప్రొఫెసర్ కెసి రెడ్డి హాజరవుతారన్నారు. సెంట్రల్ లైబ్రరీ నందు ఉదయం 9.30గంటలకు అడ్మిషన్లు ప్రారంభిస్తామన్నారు. ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటీకి ఎంపికైన విద్యార్థులకు 21,22వ తేదీలలో అడ్మిసన్లు ప్రారంభిస్తామన్నారు.అలాగే ఒంగోలు ట్రిపుల్‌ఐటీ కళాశాలకు సంబంధించి విద్యార్థులకు 24,25 తేదీలలో ఏర్పాటు చేస్తామన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే కాల్ లెటరు తీసుకురావాల్సి ఉందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే విద్యార్థులు వారి వెంట ఒరిటిజనల్ పత్రాల ను తీసుకురావాల్సి ఉందన్నారు. ఈ విషయాలను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి దశాదిశా నిర్దేశించినట్లు సంధ్యారాణి వెల్లడించారు.

## దశదినకర్మకు హాజరైన మేడా సోదరులు

**విశాలాంధ్ర-ఒంటిమిట్ట :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట లోని కీ.శే. మేడా వెంకటనరసారెడ్డి (రిటైర్డ్ టీచర్) స్వగృహం నందు వారి కుమారులు నిర్వహించిన దశదినకర్మకు మేడా సోదరులు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, సిద్దవటం ఇన్‌చార్జి మేడా మధు సూదన్‌రెడ్డి, రాజంపేట యువ నాయకులు మేడా విజయ శేఖర్‌రెడ్డి (పెద్దబాబు) హాజరై మేడా వెంకటనరసారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పగుచ్ఛం ఉంచి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం వారి కుమారులు మేకపాటి వెంకటశేషారెడ్డి, మేకపాటి నందకిశోర్‌రెడ్డి, మేకపాటి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గంలోని నాయకులు, ఒంటిమిట్ట మండలంలోని ప్రముఖులు హాజరై విందు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర గిడ్డంగులడైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, గంగపేరూరు సర్పంచ్ కూండ్ల ఓబుల్‌రెడ్డి, బొబ్బిలిరాయుడు, టీసీ నాయకులు కొత్తపల్లె అయ్యవారయ్య, బూర్సు శీను, చేలూరు శేషారెడ్డి, ఆకేపాటి శివారెడ్డి, ఎంసి రమణారెడ్డి, ఎటి నిత్యానందరెడ్డి, మైనార్టీ నాయకుడు జాకీర్‌హుసేన్, ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ షేక్ అజ్మతుల్లా పాల్గొన్నారు. "కొసమెరుపు ఏమనగా అక్కడున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్‌వి రమణను ఎమ్మెల్యే పిలిచి ఆలింగనం చేసుకొని క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు.

# కౌన్సిల్ సమావేశంలో నిద్రపోతున్నావా

**మున్సిపాలిటీలో 23 వ వార్డు కనపడదా- కమిషనర్ ప్రమీలపై కౌన్సిలర్ గిరిజ ఫైర్ - సమాధానం చెప్పలేని స్థితి లో కమిషనర్......**

**విశాలాంధ్ర-మదనపల్లి :** కౌన్సిల్ సమావేశంలో నిద్రపోతున్నావా, మున్సిపాలిటీ లో 23 వ వార్డు కనపడదా, ప్రజలు ఓట్లేసి గెలిపించలేదా, జనరల్ ఫండ్స్ లో తన వార్డుకు ఒక్క రూపాయి వర్క్ కేటాయించరా, తన వార్డుకు సంబంధించి సమస్యలు చెబితే చెవికి ఎక్కవా, మురికి కాలువలు అధ్వానంగా ఉన్నాయి ఫోటోలు పెడితే చూడరా, ఇప్పటిదాకా 30 కౌన్సిల్ సమావేశాలు జరిగాయి, ప్రతిసారి చెబుతున్న స్పందించరా అంటూ మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీలను 23 వ వార్డు కౌన్సిలర్ గిరిజ నిలదీసింది. గురువారం కౌన్సిల్ సాధారణ సమావేశం మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వరపన మనూజ కిరణ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశం నందు 23 వార్డు కౌన్సిలర్ గిరిజ తన గళాన్ని వినిపించారు. కౌన్సిలర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం చేతకాని కమిషనర్ ప్రజలకు ఏమని సమాధానం చెప్తావ్ అంటూ నిలదీసింది. ఎమర్జెన్సీ పనులు 14,వ 15 ఆర్థిక సంఘం ఫండ్స్ ద్వారా చేస్తారా , దీని ద్వారా పార్టీకి చెడ్డ పేరు వస్తుందన్నారు. సచివాలయానికి వెళ్లి తనిఖీ చేసిన దాఖలాలు లేవు. కౌన్సిలర్ గా తనకు కనీస గౌరవం ఇవ్వలేదు. అవినీతికి పాల్పడుతున్న వాలంటీర్లను మార్చలేదు. వార్డులో ఏనాడు సమస్యలను తెలుసుకోవడానికి ప్రయత్నించలేదు. కమిషనర్ గా ఉన్నావా నిద్రపోతున్నవా సమాధానం చెప్పు అంటూ కమిషనర్ ను నిలదీసింది .సమస్యలపై కమిషనర్ ప్రమీలను నిలదీయడంతో సహచర కౌన్సిలర్లు అధికారులు నోళ్లు వెళ్లబెట్టడం వారి వంతు అయింది. చైర్ పర్సన్ కలగజేసుకొని అధికారులకు వత్తాసు పలకడంతో గత 30 కౌన్సిల్ సమావేశాల ద్వారా పదేపదే సమస్యలపై విన్నవిస్తున్న స్పందించరా అంటూ చైర్ పర్సన్ కు ప్రశ్నలను సంధించింది. మున్సిపాలిటీ లో 35 వార్డుల్లో ఒక్క 23 వ వార్డు మాత్రమే కనిపించలేదనే వారికి కళ్లద్దాలు తీసిస్తానంటూ సెటైర్లు వేసింది. వచ్చే కౌన్సిల్ సమావేశం నాటికి తప్పకుండా 23వ వార్డుకు నిధులు కేటాయిస్తామంటూ చైర్పర్సన్ కౌన్సిలర్ గిరిజాను బ్రతిమిలాడుకోవడం విశేషం. కౌన్సిలర్ గిరిజ అధికారులపై సింహం లా గర్జిస్తుంటే సమాధానం చెప్పలేక చైర్ పర్సన్ సంజాయిసి ఇవ్వాలని డి.ఈ. శిరీషా ను ఆదేశించింది.. సంజాయిసి ఇచ్చుకునేందుకు నీళ్లు నములుతూ నిలబడిన శిరీష, చివరగా మరోసారి చైర్పర్సన్ కలగజేసుకొని ఈ ఒక్కసారికి ప్రశ్నల వర్షం ఆపాలని ఇకపై నీ వార్డుకు తప్పకుండా అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామని బ్రతిమిలాడుకోవడంతో కౌన్సిలర్ గిరిజ ప్రశ్నల వర్షాన్ని ఆపడం కోస మెరుపు. కౌన్సిల్ సమావేశంలో గతంలో ఫైర్ బ్రాండ్ గా పేరు పొందిన శమిమ్ అస్లాం మరో ఫైర్ బ్రాండ్ గిరిజ అంటు పలువురు కితాబిచ్చారు

**నా వార్డుకు ఇన్చార్జిను నియమిస్తే ఎవరికీ భయపడే ప్రసక్తే లేదు:**

నా వార్డుకు నేనే కౌన్సిలర్ నా వార్డుకు సంబంధించి ఎవరినైనా ఇన్చార్జిను నియమిస్తే ఎవరికి భయపడే ప్రసక్తే లేదంటూ 22వ వార్డు కౌన్సిలర్ ముబీన సలీం కౌన్సిల్ సమావేశం నందు హెచ్చరికలు జారీ చేసింది. రెండు రోజుల క్రితం ముఖ్య ప్రజా ప్రతినిధి చెప్పారంటూ తన సచివాలయానికి ఇన్చార్జినంటూ వచ్చిన వ్యక్తిపై కౌన్సిల్ సమావేశం దృష్టికి ఆమె తీసుకెళ్లింది. ఆమె అడిగిన ప్రశ్నలకు కమిషనర్ ప్రమీల ఉలిక్కిపడింది. కౌన్సిలర్లు కలగజేసుకొని ఈ విషయంపై తర్వాత మాట్లాడదాం అంటూ ఆమెకు సర్ది చెప్పారు.

కౌన్సిలర్ ముబీనా సలీం హెచ్చరిక

## 29న ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర మూడవ మహాసభలు

**విశాలాంధ్ర-కడప రూరల్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రాంతంలో గిరిజ న సమైక్య రాష్ట్ర మూడవ మహాసభలు జరగబోతున్నాయి. ఈనెల 29వ తేదీ ప్రదర్శన మరియు బహిరంగ సభ ముఖ్య కార్యకర్తల సమావేశం 30వ తేదీ జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య గిరిజన హక్కుల కోసం పాలక పక్షాలపైన నిరంతరం పోరాటం కొనసాగిస్తున్న ఈ తరుణంలో రాష్ట్ర మూడో మహాసభలు రెండు రోజులు పాటు జరగబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాల నుండి వేలాదిమంది తరలిరావాలని ఆహ్వానం సంఘం ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్ మహాసభలకు తరలి పిలుపు ఇవ్వడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య కడప జిల్లా సమితి నగరంలో రాష్ట్ర మూడవ మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షులు బ్రహ్మం, కడప జిల్లా గిరిజన సమైక్య కార్యదర్శి బుక్కే శంకర్ నాయక్, రాష్ట్ర మహాసభల కరపత్రాలను కలిసి విడుదల చేయడం జరిగినది. కడప జిల్లా గిరిజన సమైక్య కార్యకర్తలు, గిరిజనులు తరలి రావాలని గిరిజనులకు పిలుపు ఇస్తున్నాము. గిరిజన బిడ్డలకు అన్యాయానికి గురవుతున్న గిరిజనుల హక్కులకు భంగం కలుగుతున్న చాప కింద నీరులాగా పాలకపక్షం వివరిస్తున్నదని భవిష్యత్తు కర్తవ్యాలను ఈ మహాసభలు ద్వారా తీర్మానాలు చేయబోతున్నాయన్నారు.

## అధ్వాన స్థితిలో రహదారి

**విశాలాంధ్ర-కొండాపురం:** కొండాపురంలోని రైల్వేలైన్ అవతలవైపున సుమారు 200 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. అదీకాక తహసీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ పాఠశాల ఉండడం వల్ల ఈ మార్గం గుండా నిత్యం వందలాది మంది తిరుగుతూ ఉంటారు. ఈ రహదారి మొత్తం గుంతలు ఏర్పడంతో ఈ మార్గం గుండా వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నా రు. ఇక చిన్న పాటి వర్షానికే బురదమయం కావడంతో ద్విచక్ర వాహణ దారులు కిందపడి ప్రమాదాలకు గురౌతున్నారు. ఇక వృద్ధులు, పిల్లలు వెళ్లాలంటే నరకయాతనే, కావున ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజలకు రక్షణ కల్పించడంలో బీజేపీ విఫలం

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** దేశ ప్రజలకు రక్షణ కల్పించడంలో బిజెపి ప్రభుత్వం గోరంగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతమ్ రెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య ఆరోపించారు. గురువారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. మణిపూర్లో జరుగుతున్న విధ్వంసకాండపై ప్రధాని మోడీ కనీసం స్పందించడం లేదని వారు విమర్శించారు. పైగా అక్కడ ఏం జరుగుతుందో తెలియకూడదని ఇంటర్నెట్ కనెక్షన్లు కూడా కట్ చేయడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ హోమ్ మినిస్టర్ అమిత్ షా అయితే ప్రతిపక్షాలపై కేసులు పెట్టడంలో ఉన్న శ్రద్ధ మణిపూర్ లో జరుగుతున్న అల్లర్లపై, జరుగుతున్న విధ్వంసకాండ పై చర్యలు తీసుకోవడంలో లేదన్నారు. ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగింపు చేసి, తర్వాత వారి మీద అత్యాచారం చేసి విధ్వంసం చేస్తుంటే మీరేం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇదేనా మోడీ హయాంలో దేశంలో మహిళలకు మీరు ఇచ్చే రక్షణ అని మండిపడ్డారు. మోడీ, అమిత్ షాల కుటుంబాలకో లేక బిజెపి మంత్రుల కుటుంబాలకో ఇలా జరిగితే మీరు స్పందించకుండా ఉంటారని ప్రశ్నించారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ఆయా రాష్ట్రాల్లో ఏం జరుగుతున్నా, మిగతా రాష్ట్రాల ప్రజలకు కానీ దేశంలోని ప్రజలు కానీ తెలియకుండా చేయడానికేనా ప్రశ్నించారు. మణిపూర్లో అధికారంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వమే కదా, కేంద్రంలో అధికారంలో ఉన్నది కూడా బిజెపి ప్రభుత్వమే కదా ఒక రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లని మీరు కంట్రోల్ చేయలేకపోతే దేశానికి ఏం రక్షణ కల్పిస్తారని విమర్శించారు. దేశ మహిళలకి రక్షణ ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, మామిళ్ళ బాబు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్‌లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ

**విశాలాంధ్ర-వేంపల్లె:** కడప నగరంలో నిర్వహించిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ భౌతికశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బాలగోవింద్ తివారి, క్రీడాకాఇణి జ్యోతిలు ప్రతిభను చాటారు. గత నెలలో హాంకాంగ్‌లో జరిగిన అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్లఓ విజయం సాధించి రెండు జాతీయ రికార్డులు, 4 స్వర్ణ పథకాలు సాధించారు. జ్యోతి నాలుగు స్వర్ణ పతకాలను సాధించినట్లు అధ్యాపకులు వెల్లడించారు. ప్రతిభ సాధించిన గోవింద్ తివారి, జ్యోతిలను డైరెక్టరు సంధ్యారాణి అభినందించారు.

# ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలి

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** నియోజకవర్గం 127 ఎస్సి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల వెరిఫికేషన్ పై రాజకీయ పార్టీల నాయకులు ఓటర్ లిస్టు, ఓటు నమోదు, పోలింగ్ స్టేషన్ తదితర అంశాలపై విలువైన సూచనలు సలహాలు ఇచ్చి సహకరించాలని అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి బి రామమోహన్ పేర్కొన్నారు. గురువారం తాహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి అఖిలపక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓటు నమోదు కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. దొంగ ఓట్లకు అవకాశం లేదన్నారు.పోలింగ్ బూత్ ల వారీగా ఓటర్ల జాబితాను పబ్లిష్ చేస్తామన్నారు. జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ ఫారం 7,8 గురించి అడిగారు. పోయిన సంవత్సరం మంచి ఓట్లపైన ఫిర్యాదు చేస్తే తొలగించారు. ఈసారి ఒక తేదీ చెబితే ఆ తేదీకి వచ్చిన ఫిర్యాదులను ఎవరు ఏ పార్టీ వారు ఇచ్చారో వెరిఫికేషన్ కు ఇస్తారా అని అడిగితే అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఇస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశంపార్టీ నాయకులు నాయుడోరి రమణ మాట్లాడుతూ బోగస్ ఓట్లు, డబుల్ ఎంట్రీలు తొలగించాలన్నారు. టిడిపి సానుభూతి పరుల ఓట్లు తొలగించారు, వాటిని ఓటర్ జాబితాలో నమోదు చేయాలన్నారు. డోర్ నెంబర్ లేని ఇండ్లలో భారీగా దొంగ ఓట్లు చేర్చారని అధికారులు దృష్టికి తెచ్చారు. తక్కువ వయసు ఉన్న వారికి దొంగ ఆధార్ కార్డులు తయారు చేయించి ఓట్లు నమోదు చేస్తున్నారన్నారు.250 పోలింగ్ బూతులలో ఒక్కొక్క బూతు నుండి 50 నుండి 100 ఓట్లు దొంగ ఓట్లు ఎక్కించడానికి అధికార పార్టీ టార్గెట్ పెట్టిందన్నారు. బిఎల్ఓ ల వెంట విచారణకు టిడిపి బిఎల్ఏ లకు అనుమతించాలని జిల్లా కలెక్టర్ నుండి అనుమతి తీసుకొచ్చామన్నారు. కొత్త ఓటర్లను జాబితాలో నమోదు చేసే విషయంలో టిడిపికి కూడ సమాచారం ఇవ్వాలన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ ఎస్ కొత్తపల్లి పంచాయతీలోని ఎస్టి కాలనీకి పోలింగ్ బూత్ అందుబాటులో లేదు. ఐదు కిలోమీటర్లు దూరం పోయి ఓటు వేయాల్సి వస్తున్నదన్నారు.వారికి అందుబాటులో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని అధికారులు దృష్టికి తెచ్చారు. బిజెపి నాయకులు నాగినేని బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఏఏ పంచాయతీలోని ఓట్లు ఆ పంచాయతీ పరిధిలోనే దగ్గరలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.చిట్వేల్ తాహాశీల్దారు శిరీష, ఓబులవారిపల్లి తాహాశీల్దారు పుల్లారెడ్డి, పుల్లంపేట తాహాశీల్దారు నరసింహా కుమార్, ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశంపార్టీతో పాటు జనసేన, బిజెపి, వైసిపి, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# సర్వరాయ సాగర్ నీరు రైతుల కోసమా.. భారతి సిమెంట్స్ కోసమా..?

**విశాలాంధ్ర-వేంపల్లె:** వీరపునాయునిపల్లె మండలం పరిధిలో నిర్మించిన సర్వరాయసాగర్ ప్రాజెక్టు నీరు రైతుల కోసమా.. లేక భారతి సిమెంటు పరిశ్రమ కోసమా అంటూ రాయలసీమ స్టీరింగ్ కమటి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డిలు సూటిగా ప్రశ్నించారు. వేంపల్లెలోని తులసిరెడ్డి స్వగృహంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. తులసిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు, సీఎం జగన్ ఇరువురు రాయలసీమ ద్రోహులన్నారు. రాయలసీమకు దాపురించిన రాహు కేతువులు అన్నారు. జగన్‌కు మానసిక స్థితి సరిగా లేకనే రాష్ట్రం సర్వ నాశనమైందన్నారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టులలో ఒక దానిని రాయలసీమలో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దురదృష్టవశాత్తు చంద్రబాబు ముఖ్యమంత్రిగా, జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు ఉన్న సమయంలోనే అటు రాజధాని, ఇటు హైకోర్టు రెండు కూడ కోస్తా ప్రాంతంలోనే ఏర్పాలయ్యాయన్నారు. కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలో కాకుండా విజయవాడలో పెట్టమని చంద్రబాబు, విశాఖలో పెట్టమని జగన్ రెడ్డి లేఖలు రాయడం దురదృష్టకరమన్నారు. బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 28 న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నాకు ప్రజలు, రైతులు అందరూ విరివిగా తరలి రావాలని కోరారు. ఢిల్లీలో జరిగే ధర్నా కోసం పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి మద్దతు కోరేందుకు వేంపల్లెకు విచ్చేశామన్నారు. రాయలసీమ బాగు కోసం కలిసి పోరాటం చేసేందుకు అన్ని పార్టీలను, ప్రతి పక్ష నాయకులను కలుస్తామన్నారు. నిద్రావస్థలో ఉన్న జగన్ పాలనను కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్నారు. చరిత్రలో నిలబడే విధంగా రాయలసీమ కోసం ధర్నా చేపడతామన్నారు. ఇప్పటికే ధర్నా కోసం వచ్చేందుకు 10 వేల మంది పేర్లను నమోదు చేసుకున్నారమన్నారు. రాయలసీమలో ఖనిజ సంపద ఎక్కువగా ఉన్నా రాయలసీమ అభివృద్ధి చెందలేదన్నారు. రాయలసీమలో కృష్ణానది, పెన్నా, తుంగభద్ర లాంటి నదులు ప్రవహిస్తున్నా నీరు మాత్రం అందడం లేదన్నారు. ఈ ప్రాంత నాయకులే శత్రువులుగా తయారయాయన్నారు. రాయలసీమకు నష్టం కలిగించే 69 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన స్థానంలో బ్రిడ్జి లేకుండా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కడప జిల్లాలోని అన్నమయ్య, కర్నూలు జిల్లాలోని అలగనూరు ప్రాజెక్టును ఇంత వరకు జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టు వల్ల రాయలసీమ ఎడారిగా మారుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మౌనంగా ఉండి రాయలసీమ ప్రజల గొంతును కోస్తున్నట్లు చెప్పారు. వర్షాలు కురిస్తే వజ్రాలు కనపడే రాయలసీమలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉండడంతో కర్ణాటక, తెలంగాణకు బ్రతుకు దెరువు కోసం వలసలు పోతున్నట్లు చెప్పారు. కడప జిల్లాలో ఉన్న సర్వరాయ ప్రాజెక్టు నుండి రైతులకు, ప్రజలకు నీరు ఇవ్వకుండా సిఎం జగన్‌కు చెందిన భారతి సిమెంట్స్ లిమిటెడ్‌కు పైపు లైన్ ద్వారా నీరు సరఫరా చేయడం దురదృష్టకరమని చెప్పారు. కుంచం మాట్లాడుతూ రైతులు అంటే జగన్ కు చిన్న చూపుగా మారిందన్నారు. జగన్ చేపట్టిన 4 సంవత్సరాలు పాలనలో రాయలసీమ వాసులను గాలికి వదలేశారన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తాను అలుపెరగని ఉద్యమాలు చేపడుతున్నానని, ఏదో ఒకరోజు తమ శ్రమకు తగ్గ ఫలితం దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. మూడు రాజధానుల పేరుతోప్రజలకు మోసం చేస్తున్నారని విమర్శించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, నరసింహరెడ్డి, అమర్, బాలం సుబ్బరాయుడు, ఉత్తన్న, ఆరుశేర్ల సుబ్బరాయుడు, నామా వినయ్, బద్రి, రాఘవయ్య, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజనులపై దాడులకు నిరసనగా ధర్నా

**విశాలాంధ్ర -మదనపల్లి:** ఒంగోలు పట్టణం లో గిరిజన యువ కుడైన నవీన్ పై జరిగిన అమానుష దాడిని ఖండిస్తూ ఈ రోజు బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి ఆధ్వర్యంలో బిఎస్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ నేతృత్వంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. రాస్తారోకా చేస్తూ దళిత, గిరిజనులపై దాడులు నశించాలి, సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడం జరిగింది. పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసుల రంగప్రవేశం చేసి బీఎస్పీ నాయకులని రాస్తారోకాను విరమించాలని కోరారు. ఎంతకు వారు వినకపోవ డంతో బీఎస్పీ నాయకులని పక్కకు లాగడానికి ప్రయత్నించడంతో రాస్తారోకోలో కొంత ఉద్రిక్తత నెలకొంది. పక్కకు తీసుకువచ్చి పోలీసులే స్వయంగా ఆర్డిఓ మురళిని కల్పించారు. బీఎస్పీ నాయకులు ఆర్డిఓ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం బందెల గౌతం కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత దళితులపై గిరిజనులపై అమానుషంగా దాడులు హత్యా చారాలు, హత్యలు జరుగుతున్నప్పటికీ ఏమాత్రం చీమకుట్టినట్టు కూడా లేకుండా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని తెలియజేశారు. ఒంగోలు పట్టణంలో గిరిజన యువకుడైన నవీన్ పై అమానుషం గా దాడి చేసి అతనిపై మూత్రం విసర్జించిన రామాంజులు మరియు ఎనిమిది మంది యువకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు బాలాజీ శ్రీనాథ్ సహదేవ లక్ష్మీపతి శ్రీనివాసులు శివ అనిల్ మహేష్ ప్రశాంత్ హరి రమేష్ రెడ్డి మోహన్ అష్పాక్ ప్రసాద్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మీట్స్‌లో ఇస్రో వారి స్పేస్ సైన్స్

**విశాలాంధ్ర మదనపల్లి:** మిట్స్ కళాశాల నందు అత్యంత ప్రతిష్టాత్మక మైన ఇస్రో వారి 'స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ అవేర్‌నెస్ ట్రైనింగ్ స్టార్ట్ ప్రోగ్రామ్ ను కళాశాల నందు ప్రారంభించడం జరిగింది. కలశాల లోని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు అంతరిక్ష శాస్త్రం మరియు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే లక్ష్యంతో తమ మిట్స్ కళాశాల ను నోడెల్ సెంటర్ గా ఇస్రో (%×ూ=ూ%) ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజషన్ వారు ఎంపిక చేయునట్లు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్ అన్నారు. కళాశాల నందు స్టార్ట్ ప్రారంభ కార్యక్రమం లో ఆన్లైన్ ద్వారా ఇస్రో చైర్మన్ సోమనాథ్ మాట్లాడుతూ అంతరిక్ష శాస్త్రం మరియు సాంకేతికతపై ఆసక్తి మరియు అవగాహనను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్నీ ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. జూలై 20 నుండి ఆగస్టు 7 తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు మరియు అధ్యాపకులకు అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల అడ్వైసర్ డాక్టర్ తులసి రామ్ నాయుడు, కో ఆర్డినేటర్ డాక్టర్ నెహ్రూ తంగ స్వామి, విభాగాధిపతి డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

## అంకాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి రూ.1లక్ష విరాళం

**విశాలాంధ్ర -పీలేరు:** పీలేరు మం డలం వేపుల పంచాయితీ పీలేరు -కలికిరి జాతీయ రహదారి గాయం వారి పల్లె సమీపంలో శ్రీశ్రీశ్రీ అంకాళమ్మ ఆలయ పునర్నిర్మాణానికి 1, 11,119 రూపాయల విరాళాన్ని ఆలయ చైర్మన్ భవనం వెంకటరమణారెడ్డి, సెక్రటరీ నాగభూషణం రెడ్డిలకు జ్యూడిషల్ విశ్రాంత సూపరింటెండెంట్ చింతల మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, సెక్రటరీలు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణం కోసం దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందించడం సంతోష దాయకమని అన్నారు. ప్రతి ఏడాది శ్రీ శ్రీశ్రీ అంకాళమ్మ ఆలయంలో జాతర మహొత్సవాలు జరుపుతు న్నామని ఈ నేపథ్యంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఆలయాన్ని పునర్నిర్మాణం కోసం అభివృద్ధి కోసం దాతలు ముందుకొచ్చి చేయూత ఇవ్వడం హర్షించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు.

## కాలుష్య కోరల్లో గోవిందంపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** ఓబులవారిపల్లి మండలం లోని గోవిందంపల్లి గ్రామపంచాయతీ ప్రజలు కాలుష్యం కోరల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని సిపిఐ మండల కార్యదర్శి సి.నాగమ్మ డిప్యూటీ తాహశీల్దారు పీరుమున్నీ దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్వరైజింగ్ మిల్లులు సుమారు 100 పైగా ఉన్నాయి. 3 కంకర క్రషర్లు ఉన్నాయి. వీటికి ముగ్గురాయి, కంకర రాళ్లు రవాణా చేసే లారీలు రాత్రి, పగలు తేడా లేకుండా తిరగడం వలన దుమ్ము ధూళి లేచి స్థానిక ప్రజల మీద పడడం వలన అనారోగ్యాలకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలుష్య కోరల నుంచి కాపాడాలని డిప్యూటీ తాహశీల్దారు పీరుమున్నీకి రోజమ్మ, సరస్వతి, దుర్గా తదితరులు వినతిపత్రం సమర్పించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు : ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం కోడూరు టౌన్ చిట్వేల్ రోడ్ లోని ఆరాధ్య హాస్పిటల్ దగ్గర నుండి జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇంటింటికీ వెళ్లి గడప తొక్కి అప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులైన వారికి అందరికీ అందాయా లేదా తెలుసుకుని అందని వారికీ అందే విధంగా అక్కడికక్కడే సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచి తోట శివసాయి, వైసిపి నాయకులు భూంపల్లి నాగరాజు, మారెళ్ళ చందు, ఆజాద్, దామర సిద్దయ్య, గణేష్ తదితరులు ఎమ్మెల్యే వెంట గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్‌ఆర్ కడప జిల్లా



## రాజన్న భోజనం క్యాంటీన్‌ను ప్రారంభించిన హోంమంత్రి

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని మున్సిపల్ పెట్రోల్ బంక్ పక్కన ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటుచేసిన 'రాచమల్లు వారి రాజన్న భోజనం' క్యాంటీన్‌ను హెూంమంత్రి తానేటి వనతి, జిల్లా ఇంచార్జ్ మంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌లు ప్రారంభించారు. అనంతరం ప్రజలకు వడ్డించారు. పేదలకు కడుపు నింపుతున్న ఎమ్మెల్యే రాచమల్లును మంత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి, వైస్‌చైర్మెన్‌లు బంగారురెడ్డి, సీఎస్ ఖాజా, ఆప్కాబ్‌చైర్మెన్ మల్లెల ఝాన్సీరాజారాం రెడ్డి, పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మెన్ జింకా విజయలక్ష్మీతో పెద్దఎత్తున వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం

## అభివృద్ధి పనులను ప్రారంభించిన హోంమంత్రి తానేటి వనిత

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూరు పట్టణంలో రూ.150కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను రాష్ట్రం హెూంశాఖ మంత్రి తానేటి వనిత ప్రారంభించారు. ప్రొద్దుటూరు పట్టణంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా గురువారం అమృత్ మంచినీటి పథకం, స్మార్ట్‌సిటీకి భూమిపూజ, అర్బన్ హెల్త్ సెంటర్, మున్సిపల్ గాంధీ పార్కును హెూంమంత్రి తానేటి వనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల అవసరాలను గుర్తించిన ముఖ్యమంత్రి అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల అవసరాలను తీరుస్తున్నారని అన్నారు. జగనన్నా పులివెందుల నుండి పులిబిడ్డగా వచ్చి ఎన్నో కష్టాలు ఎదురొచ్చిన పాదయాత్ర చేపట్టి అధికారంలోకి వచ్చాక ప్రజల కష్టాలను తీరుస్తున్నారన్నారు. 4సంవత్సరాల పాలనలో 2సంవత్సరాలు కరోనా సంక్షోభం ఎదురైనప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారన్నారు. వాలంటీరు మరియు గ్రామ సచివాలయాల వ్యవస్థ ద్వారా పథకాలను ప్రతి ఇంటికి చేరుస్తున్నారని కొనిఆడారు. మహిళా సాధికారత సాధించాలని డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు చేయూత పథకం ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారన్నారు. అగ్రవర్ణాల మహిళలకు ఈబీసీ కాపునేస్తం ద్వారా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న ఘనత మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. విద్యా విధానంలో మార్పులు తీసుకువచ్చి పేద, మధ్య తరగతి విధ్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఇటివల కేంద్రంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న అన్ని రాష్ట్రాల హెూంశాఖ మంత్రు లలో మహిళా హెూంశాఖమంత్రిగా నేను ఒక్కరినే ఉండడం ఎంతో గర్వకారణం అని దీనిని బట్టి ముఖ్యమంత్రి మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో గొప్పదని అన్నారు. ఇవాళ ప్రవేశ ఫెట్టిన బడ్జెట్ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. చంద్రబాబు హయాంలో ఇంతే బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికి ఎందువల్ల సంక్షేమ పథకాలు అందించలేదో ప్రజలు గమనిం చాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో గుంపులు గుంపులుగా వచ్చిన మా జగనన్నా సింహంలా సింగిల్‌గా వస్తారని జగనన్నకు ప్రజలే బలమై ఉండాలన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రజల కష్టనష్టాలలో పాలు పంచుకుంటు న్నారని, మీ కుటుంబంలో ఒక్కరిగా కలిసి ప్రజల కష్టాలను తీరుస్తున్నారని అన్నారు. ప్రొద్దుటూరులో రూ.150కోట్లతో అభివృద్ధి పనుకు నా చేతులమీదుగా శ్రీకారం చుట్టడం నాకెంతో గర్వంగా ఉందన్నారు. అలాగే ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి తన సొంత నిధులతో రాచమల్లు వారి రాజన్న భోజనం ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలోని పేదలకు కడుపు నింపడం ఎంతో హర్షించదగ్గ విశయం అన్నారు. మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జనరంజక పాలనను అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమానంగా ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ప్రజలకు మరింత చేరువ కావాలన్న ఆశయంతో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టి ప్రతి గడపను సందర్శించి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. గడప గడప కార్యక్రమంలో ప్రొద్దు టూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మొదటి స్థానం దక్కించుకున్నారని కొనిఆడారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వానికి జగనన్నా ప్రభుత్వానికి ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. ఏ ప్రభుత్వం అయితే ప్రజలకు మేలు చేసిందో తిరిగి ఆ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలకుందన్నారు. ఈ సమావేశంలో ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా, పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మెన్ జింకా విజయలక్ష్మి, ఎంపీపీ శేఖర్‌యాదవ్, రాజుపాళెం ఎంపీపీ నారాయణరెడ్డి, జడ్పీటీసీ శారద, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి తదితురులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు: ఆర్డీవో

**విశాలాంధ్ర-పులివెందుల:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆర్డీవో వెంకటేసు లు అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఈ విషయమై ఆయన అఖిలపక్ష నాయకులతో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు మార్పులు, చేర్పులు, తొలగింపులు చేపట్టేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టా మన్నారు. ఇందులో అర్హులుగా ఉంటే వారందరికీ ఓటు హక్కు కల్పిస్తామన్నారు. అలాగే మార్పులు,చేర్పులు, తొలగింపులు కూడా చేపడతామ న్నారు. ఇందుకు బిఎల్‌ఓలు వారివారి పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటా సర్వే నిర్వహిస్తారన్నారు. శుక్రవారం నుంచి ప్రారంభ మయ్యే ఈ క్యాంపెయిన్ జనవరి ఒకటో తేదీన ముగుస్తుం దన్నారు. జనవరి 5వ తేదీన ఓటర్ల జాబితా తయారవు తుందన్నా రు. బిఎల్‌ఓల సర్వే ప్రకారం వాస్తవాలను రాజకీయ పార్టీ నాయకు లు వివరించాలన్నారు. అలాగే పొరబాట్లు, తప్పులు ఉంటే వాటిని కూడా తమ దృష్టికి తెస్తే సవరిస్తామన్నారు. ఇందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమం లో వైసీపీ తరుపున డాక్టర్ వరప్రసాద్, ఓతూరు రసూల్, పార్నపల్లె కిశోర్, కాంగ్రెస్ తరుపున వేలూరు శ్రీనివాసరెడ్డి, బాషా, తిరుపాల్‌రెడ్డి, టీడీపీ తరుపున తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, బ్రాహ్మణపల్లె వెంకటరామి రెడ్డి, సీపీఐ తరుపు మిద్దె మురలీ, నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లు పాల్గొన్నారు.

## సబ్సిడీతో రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ

**విశాలాంధ్ర-సిద్దవటం :** మండలంలోని జ్యోతి గ్రామంలో సబ్సిడీ తో రైతుల కు మంజూరైన వ్యవసాయ పనిముట్లను గురువారం రాజంపేట శాసన సభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. వాటర్ షెడ్ పథకం (పి.ఎం.కే.ఎస్.వి) లో భాగంగా 35 మంది రైతులకు పీవీసీ పైపులు, పెట్రోలు పంపు, బ్యాటరీ, స్ప్రేయర్, మరియు 9 చెక్కల గొర్రును లను రైతు లకు అందజేశారు. రైతులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అత్యాధునిక వ్యవసాయ పనిముట్లను 90% సబ్సిడీతో ఎస్సీ, ఎస్టీ వారికి మరియు 80% సబ్సిడీతో ఓసీ, బీసీ, మైనారిటీ వారికి వాటర్ షెడ్ పథకంలో ఇస్తున్నారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో అదనపు పీడీ నాగరత్నమ్మ, వాటర్ షెడ్ పిఓ బి. వేణు గోపాల్ రెడ్డి, వాటర్ షెడ్ చైర్మెన్ జే. లక్ష్మిరెడ్డి, ఎంపీపీ జే. వెంకట మ్మ, జెడ్పీటీసి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ పి. సుబ్బమ్మ, జ్యోతి పంచా యతి సీనియర్ వైఎస్‌ఆర్సీపీ నాయకుడు బి. మునిరెడ్డి, బి. లక్ష్మరెడ్డి, వైఎస్‌ఆర్సీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ముస్లిం మనోభావాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ వ్యతిరేకం

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** ప్రవేశ పెట్టే యూనిఫాం కోడ్ బిల్లును టీడిపి వ్యతిరేకిస్తుందని ముస్లింలకు నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని టీడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లిం మనోభావాలు, మత ఆచారాలను ఇబ్బంది పెట్టే విధంగా ఏ బిల్లును తెచ్చిన కూడా తెలుగుదేశం పార్టీ వ్యతిరేకిస్తుం దన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మద్దతు ఇవ్వమని చంద్రబాబు నాయుడు ముస్లింలకు స్పష్టత ఇవ్వడం జరిగిందని రాష్ట్రంలో ఉన్న మైనార్టీ, క్రిస్టియన్ మైనర్టీల వెంట తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. మైనార్టీల భద్రత, మనోభావాలు ఆత్మ గౌరవాన్ని టీడిపి ఎప్పుడు కాపాడు తుందన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ విషయంలో మైనార్టీలు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## 23న బీజేపీ రాయలసీమ జోనల్ సమావేశం

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ఈనెల 23వ తేదిన ఆదివారం భారతీ య జనతా పార్టీ(బీజేపీ) రాయలసీమ జోనల్ సమావేశం ప్రొద్దుటూరులోని రాయల్ కౌంటీలో నిర్వహించడం జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధరేశ్వరి హాజరౌతారని తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటలకు కడప విమానాశ్రయంకు చేరుకొని అక్కడి నుండి నేరుగా 10గంటలకు ప్రొద్దుటూరులోని మైదుకూరు రోడ్డు దగ్గరికి వస్తారని ఈ సందర్భంగా వాహణ ర్యాలీ ద్వారా ఘణస్వాగతం పలకడం జరుగుతుందని అన్నారు. 11గంటలకు పార్టీ పెద్దలతో మీడియా సమావేశం ఏర్పాటుచేయడం జరుగు తుందని, 11:30గంటలకు జోనల్ సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్త లు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి విద్యార్థీ రక్త గ్రూపు నిర్ధారణ తెలుసుకోవాలి

**విశాలాంధ్ర-లింగాల:** ప్రతి విద్యార్థి రక్త గ్రూపు నిర్ధారణ తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని పెద్దకుడాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి, మదర్ థెరిస్సా క్లినికల్ ల్యాబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారి వారి రక్త గ్రూప్‌లను విద్యార్థులకు తెలియజేశారు. రామక్రిష్ణయ్య మాట్లా డుతూ విద్యార్థులకు రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు తెలుసుకో వలసిన అవసరం ఉందన్నారు. విద్య వైద్య రంగాలలో విద్యార్థులకు ఎనలేని సేవలు అందజేస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు బృందం సభ్యులను అభినందించారు. సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ అవసరమైన ప్రభుత్వ పాఠశాలలోని ప్రతి విద్యార్థికి వారి వారి పాఠశాలలల్లో రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామ న్నారు. రక్తనిల్వల ఆవశ్యకతను తెలియజేసి రక్తదానం పట్ల అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నవీన్ తాజ్,సే ఎవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నేత్ర నిధి టెక్నీషియన్ హరీష్, ఆశా కార్యకర్త,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ద్వారా అర్హులకు న్యాయం

**విశాలాంధ్ర-పులివెందుల:** జగనన్న సురక్ష ద్వారా అర్హులకు న్యాయం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. పట్టణ పరిధిలోని పెదకొండప్పకాలనీలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన వారికి ధ్రువీకరణ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. అనంతరం వరప్రసాద్ మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా 11రకాల సేవలను ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్లు లక్ష్మీభార్గవి, శ్యామలాదేవి, కొండలరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియులో బీటెక్ ఫలితాలు విడుదల

**విశాలాంధ్ర-పులివెందుల:** స్థానిక జెఎన్‌టియు కళాశాలలో జూన్-2023 నెలలో నిర్వహించినటువంటి బీటెక్ రెండవ సంవత్సరం మొదటి సెమిస్టర్(ఆర్15) సప్లిమెంటరీ,బీటెక్ మొదటి,రెండవ,మూడవ,నాలుగవ సంవత్సరం(ఆర్19) సప్లి మెంటరీ, మొదటి,రెండవ,మూడవ,నాలుగవ సంవత్సరం (ఆర్20) సప్లిమెంటరీ, ఎంటెక్ రెండవ సంవత్సరం మొదటి సెమిస్టర్(ఆర్21) రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.వసుంధర తెలిపారు. ఈ ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసినందుకు పరీక్ష కేంద్ర విభాగాధిపతులైన ప్రొఫెసర్ కె. త్యాగరాజన్, డాక్టర్ ఎస్.రాధాక్రిష్ణలను ప్రిన్సిపల్ అభినందించారు.పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్ లో పొందుపరిచామని, విద్యార్థులు వెబ్ సైట్ లో పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫె సర్ ఎస్.వసుంధర , పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

## జగనన్న సురక్షలో ఎమ్మెల్యే మేడా

**విశాలాంధ్ర-సిద్ధవటం :** సిద్దవ టం మండలం మాచుపల్లి గ్రామ సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్ర మంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సంబంధ పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జగనన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష అనే కార్యక్రమం అర్హులైన పేదలకి వరం లాంటిదని 11 రకాల సర్టిఫికెట్లు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఈ కార్యక్రమం ద్వారా మన రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సర్టిఫికెట్లను పంపిణీ చేస్తుందని, పేద ప్రజల సంక్షేమం కోరుకునే వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డినని తెలిపారు.అలాగే సేవా వజ్ర సాధించిన లలిత, చంద్రశేఖర్ రెడ్డి వాలంటీర్లకు ఎమ్మెల్యే శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మరికొందరు వైసీపీ నాయకులు సభా వేదికపై ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి,మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు నారపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి భాస్కర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాషా గారు, మల్లు సంజీవరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ నూర్ భాషా, జెసిఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్‌ఆర్సిపి యూత్ లీడర్ చైతన్య,గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ వెంకట సుబ్బారెడ్డి, మరియు అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రజల్లో ప్రజాదరణ పెరగ డం లోకేష్ రాజకీయ సామ ర్థ్యానికి ప్రజల్లో నమ్మకాన్ని పెంచిం దని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా బాలదాసు మాట్లా డుతూ రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డిని రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా ముఖ్యమం త్రి చేశారని జగన్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చుకుంటూ అధికారం ఉంది కదా అని వీధి రౌడీలా పాలన సాగిస్తూ రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా జీవించే పరిస్థితి లేకుండా చేశారని జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేసి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయకత్వం రాష్ట్ర ప్రజలు కోరుకుం టున్నారని తెలుపుతూ ఏ రాజకీయ పార్టీతో పొత్తు లేకపోయినా ప్రజలు టిడిపికి పట్టం కడతారని పొత్తుల వల్ల మిగతా పార్టీలకు బలం పెరుగుతుంది తప్ప పార్టీకి ప్రయోజనం లేదన్నారు. చంద్రబాబు నాయుడు ఆలస్యం చేయకుండా ఎమ్మెల్యేలు గా పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించాలని తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి గా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పరిపాలన చేతకాక, అత్యంత అవి నీతి సీఎంగా రాష్ట్ర ప్రజల్లో చరిత్ర హీనుడిగా మిగిలిపోయాడన్నారు. 12వ డివిజ న్ ఇన్చార్జి దేరంగుల శివ, మేకల వెంకటేశ్ యాదవ్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**విశాలాంధ్ర-పులివెందుల:** పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరి యా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య వెల్ల డించారు. పులివెందుల అర్బన్ పరిధిలోని చిన్నరంగాపురంలో డెంగ్యూ నివారణ మాసోత్సవం సందర్భంగా దోమల నివారణ కొరకు పైరత్రం పిచికారీ చేసి ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నిల్వలున్న నీటి తొట్టెలలో అబేట్ పిచికారీ చేసి, మలేరియా, డెంగ్యూ వ్యాదుల అవగాహనా కోసం ర్యాలీ నిర్వహించారు. సిద్ద య్య మాట్లడు తూ దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. జ్వరా లు వచ్చినట్లు అయితే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని, ఇంటి మురికి కాలువలో చెత్తాచెదారం వేయకూడదన్నారు. కొళాయిల లీకేజి లేకుండా చూడాలి లేకపోయి నచో నీరు నిలిచి దోమల ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఇంటి పరిసరా లలో నీరు నిలువకుండా చూసుకోవాలి. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించాలి. పనికిరాని, వాడని వాస్తువులని ఇంటిపైన కానీ ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలన్నారు. కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్. శైలజ శానిటరీ సెక్రటరీ విజయ్ ఆశా కార్యకర్తలు నాగేశ్వరీ పాల్గొన్నారు.

## వైవియు డా. వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష ఫలితాలు విడుదల

**విశాలాంధ్ర-కడప వైవీయూ :** యోగి వేమన విశ్వవిద్యాలయం డా. వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ రెండు మూడు సంవత్సరాల సెమిస్టర్ల ఫలితాలను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ విడుదల చేశారు. విశ్వవిద్యాలయంలోని తన ఛాంబర్ లో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి, వైవియు పిజి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు సి.నాగరాజు, డీన్ కె.వి. రమణయ్య లతో కలిసి ఫలితాల వివరాలను ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ వెల్లడించారు. బీటెక్ (డిప్లమో) మూడో సంవత్సరం ఆరో సెమిస్టర్ సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, మెటలర్జీ అండ్ మెటీరియల్ టెక్నాలజీ లో 90..7 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని వివరిం చారు. బీటెక్ (డిప్లమో) రెండో సంవత్సరం నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో 81.13 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అలానే బీటెక్ సెకండ్ ఇయర్ నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో 58.09 శాతం మంది, బీటెక్ థర్డ్ ఇయర్ ఆరో సెమిస్టర్ ఫలితాల్లో 85.19 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని వెల్లడించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విభాగాల విద్యార్థులను అభినందించారు. విశ్వవిద్యాలయ ఫైన్ ఆర్ట్స్ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఫలితాలను సకాలంలో విడుదల చేసిన పరీక్షల విభాగాన్ని ప్రశంసించారు. ఫలితాలు కళాశాలలో అందుబాటులో ఉంటాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైవియు పరీక్షల నియంత్రణ విభాగం సహాయ అధికారులు డా. ఆదినారాయణ రెడ్డి డా. సుమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వెళ్లి ఓటు నమోదు చేయండి

**విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం:** మండల పరిధి లోని గ్రామాల వారీగా ఇంటింటికి వెళ్లి 18సం వత్సరాలు నిండిన యువతీ, యువకులు ఫారం-6 ద్వారా ఓటు నమోదు చేయాలని, ఒక్క ఇంట్లో డబుల్ ఎంట్రీ ఫోటోస్, డబల్ పోలింగ్ కేంద్రాల లో మరో కేంద్రంలో ఓటు నమోదైన క్షుణ్ణంగా పరిశీ లించి వాటిని తొలగించాలని బీఎల్‌ఓ, వీఆర్‌ఓలకు గురువారం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం లో అవగాహణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎలక్షన్ ఎన్నికల అధికారి బాబాఫక్రుద్దీన్, తహసీల్దార్ సువర్ణదేవిలు కలిసి బీఎల్‌ఓ, వీఆర్‌ఓలకు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్నికల అధికా రుల ఉత్తర్వుల మేరకు గ్రామాలలో నేటి నుండి ఇంటింటికి వెళ్లి ఓటర్ లిస్టునమో దు కార్యక్రమం చేపట్టాలని, గ్రామాలలో చనిపోయిన వారిని తొలగించి, డబుల్ ఎంట్రీ అయిన ఓటర్లను తోలగించాలని తెలిపారు. మండలంలోని 42 పోలింగ్ కేంద్రాలలో బీఎల్‌ఓలు క్షున్నంగా పరిశీలించి ఓట్లు నమోదు చేయాలన్నారు. ఓటు నమోదు కార్యక్రమంలో ఇచ్చిన గడువులోపల పూర్తి చేయాలని వారికి అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ

**విశాలాంధ్ర - కడప :** బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. నాగరాజ కడప నగరంలోని ఎస్ ఎఫ్ స్ట్రీట్‌లోని పలు ఇన్పుట్ షాప్‌లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. లైసెన్స్‌లు, స్టాక్ వివరాలు, ధరల బోర్డ్, బిల్లులు, ఇన్వాయిస్, వే బిల్లులు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్, తూ కాలు,స్టాక్ రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డ్స్ సక్రమ నిర్వహణ పై పలు సూచనలు చేశారు. ఎంఆర్పీ ధర లకు మాత్రమే నాణ్యమైన సరుకు రైతులకు ఇవ్వాలి..గడువు ముగిసిన పురుగు మందులను అమ్మరాదు. స్టాక్ నిల్వ, అమ్మకపు ధరలు, లైసెన్స్ వివరాలు షాప్ అవరణ లో ప్రదర్శించాలి. అమ్మిన సరుకు రసీదు తప్పని సరిగా ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కడప ఎస్వీ సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా 'సురక్ష': ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభించిన సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా భావించి జమ్మల మడుగు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు అవసరమైన ప్రయోజనాలను సమకూర్చడం జరుగుతోందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని దరఖాస్తు దారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అది ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఆ క్రమంలోనే ఎలాంటి రుసుం లేకుండా 11 రకాల సర్టిఫికెట్లను అవసరం ఉన్న వారికి అందజేయడం జరుగుతోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మీ, తాహసీల్దార్ నాగేశ్వరరావు, ఈవోపీఆర్డీ రంతుల్లయ్య, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిత్రాజుపల్లెలో గడపగడపకు :** మండల పరిధిలోని చిత్రాజుపల్లె గ్రామంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు ద్వారా ప్రజల సంతృప్తిపై ఆరా తీశారు.గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. చిత్రాజుపల్లె ఎమ్మెల్యే పూర్వీకుల గ్రామం కావడంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. ప్రతి ఒక్కరినీ కుశల ప్రశ్నలు అడుగుతూ వారి యోగక్షేమాలను ఎమ్మెల్యే ఆరా తీశారు. కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణపై అవగాహన

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** డెంగ్యూ నివారణ మాసోత్స వంలో భాగంగా గురువారం మండల పరిధిలోని చిలమ కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణపై అవగాహన సదస్సు జరిగింది. ఆరోగ్య విద్యాధికారి నాగమునిరెడ్డి మాట్లాడు తూ దోమ ద్వారా సంక్రమించే డెంగ్యూ వ్యాధి వర్షాకాలం అధికంగా వ్యాపించే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. దోమలను ఓ స్థాయిలోనే చంపేందు కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీటి నిల్వ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాత్రి సమయాల్లో దోమతెరలను తప్పనిసరిగా వినియోగించాలని ఆయన సూచించారు.

**IN THE COURT OF THE 2ND ADDITIONAL JUNOIR CIVIL JUDGE: KADAPA**
**O.S.No. 146 of 2022**

**Between:** K. Sudhakar Reddy, son of K. Konda Reddy, Hindu, aged about 60 years, residing at D.No. 3/93, Yerrama supalli Village, C.K. Dinne Mandal, Kadapa District, present residing at D.No. 2/293-1, Maruthi Nagar, Kadapa,City. ☐.Plaintiff

And

3. Smt. V.V. Kalpana,Daughter of Late V. Maheswar Reddy, Wife of C. Subba Reddy, Hindu, aged about 32 years, house wife, resident of D. No. 278/100, Ramaraju Palli, Near Yogi Vemana Colony, Kadapa,City.

.... 3rd Defendant

**SUIT SUMMON TO 3RD DEFENDANT**

Please take summon that the plaintiff has filed the above suit against you for recovery of suit amount, case stands posted for your appearance eith er personally or through an advocate at 10.30 A.M. on 14.08.2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

**I.A.No.83 of 2022 in O.S.No.146 of 2022**
NOTICE TO 3RD RESPONDENT-3RD DEFENDANT.

Please take notice that the petitioner/plaintiff has filed the above I.A. against you to order for attachment of the petition schedule property before judgment, in case no sufficient security for the suit amount with costs and future interest is offered by you to the satisfaction of this Hon'ble court, case stands posted for your appearance either personally or through an advocate, at 10.30 A.M. on 14.08.2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

\\By order of the court//
**M.SURESH KUMAR, B.A.B.L.,**
**Advocate for the Petitioner-Plaintiff,**

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



## నగరవనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణ ప్రాంత ప్రజలకు ఆహ్లాదకర వాతావరనాన్ని కలిగించేందుకు నిర్మించే నగరవణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం గాలివీడు రోడ్డు, అబ్బవరం నందు నిర్మించే నగరవణాన్ని మరియు కంచాలమ్మగండి నందు బోటింగ్, వాకింగ్ ట్రాక్, తదితర పనులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత రాయచోటి పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగం గా గాలివీడు రోడ్డు అబ్బవరం నందు దాదాపు 76 ఎకరాలలో నిర్మించే నగరవణాన్ని మూడు కోట్ల రూపాయలతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. ప్రస్తుతం పనులు బాగా జరుగుతు న్నాయని జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కంచాలమ్మ గండిలో బోటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్రీ, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ నాగమనీ శ్వరి, తహసిల్దార్ ప్రేమంత్ కుమార్, డివిజనల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రగుశంకర్, ఫారెస్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రగతికి కృషి

### జాతీయ రహదారులు, ప్రాధాన్యత భవనాల పూర్తికి చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో వందశాతం ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా గర్భవతులు, బాలింతలు, పిల్లలలో రక్తహీనత నివారణ, జగనన్నకు చెబుదాం స్పందన అర్జీల పరిష్కారం, రెండవ దశ రీ సర్వే, ప్రాధాన్యత భవనాలు, జాతీయ రహదారులు, మొబైల్స్ టవర్స్, ఉపాధి హామీ, గృహ నిర్మాణం తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జేసిలతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్ఓ సత్యనారాయణలు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ముఖ్యమైన 8 అభివృద్ధి సూచికల్లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇందులో భాగంగా ముఖ్యంగా అనీమియా నివారణకు ముమ్మరంగా చర్యలు చేపట్టాలన్నారు. గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్తహీనత ఉన్నవారిని గుర్తించి వారిలో హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉన్నవారికి జగనన్న గోరుముద్ద, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, సిరప్, బలవర్ధకమైన ఆహారం తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అలాగే వారిని ఫామిలీ డాక్టర్ కాన్సెప్ట్ లో వైద్యుల చికిత్సకు రెఫర్ చేయాలని సూచించారు. అలాగే తక్కువ బరువు ఉన్న పిల్లలపై ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎస్ సి డి సర్వేలో భాగంగా లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జిల్లాలోని జాతీయ రహదారులు, ప్రాధాన్యత భవనాల పూర్తికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్స్, ఆర్బికేలను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. పాఠశాలల అభివృద్ధిలో నాడు నేడు లో భాగంగా ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మరుగుదొడ్డి, విద్యుత్ తదితర ప్రాథమిక మౌలిక వసతులు ఉండాలన్నారు. బాలికల మరుగు దొడ్లకు నీటి వసతి తప్పని సరిగా ఉండాలన్నారు. పరిశ్రమల ప్రోత్సా హంలో భాగంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను స్థాపించేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. రెండవ దశ రీసర్వే లో గ్రౌండ్ ట్రూతింగ్, వివిఎస్ లాగిన్ డేటా ఎంట్రీ, తాసిల్దార్ లాగిన్ కంప్లీషన్, సెక్షన్ 13 నోటిఫికేషన్, ఫైనల్ ఆర్ఓఆర్, హద్దు రాళ్ళు నాటే ప్రక్రియలను నిర్దేశిత కాల పరిమితిలో లక్ష్యాలను పూర్తి చేయాలని చెప్పారు. జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. అందరం వివిధ అంశాలపై తగు సూచనలు జారీ చేశారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర- రామసముద్రం: అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎంపీపీ కుసుమకుమారి సింగల్ బెండ అధ్యక్షుడు కేశవరెడ్డి తెలిపారు. జగనన్న సురక్షలో భాగంగా బుధవారం స్థానిక జనార్ధన స్వామి ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు పొందలేని అర్హులను గుర్తించేందుకే జగనన్న సురక్ష ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని చెప్పారు. వాలంటీర్ల ద్వారా అలాంటి వారిని గుర్తించి వారికి పథకాల అందిస్తామని చెప్పారు. వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణస్వామి డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, కన్వీనర్ భాస్కర్ గౌడ్, గెవన్న నంద కుమార్‌రెడ్డి, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 22న వాహనాల వేలం

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక పీలేరు ఎస్ఈబి స్టేషన్ నందు 22 న వాహనాల వేలం జరుగుతుందని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. గురుప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వివిధ కేసులలో పట్టుబడిన వాహనములను వేలం వేస్తున్నామని ఆసక్తి గల వారు వివరాల కొరకు పీలేరు ఎస్ఈబి స్టేషన్ నందు సంప్రదించలని తెలియ జేశారు.

## ఉచిత కంటి పరీక్షలు అగర్వాల్ హాస్పిటల్..

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ మదనపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్స్ సిబ్బంది విద్యార్థులకు మరియు అధ్యాపకులకు కంటి పరీక్షలు చే సారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగ రెడ్డి గారు మాట్లాడుతూ కంటి చూపుకు తగిన ఆరోగ్య సూచనలు పాటించాలని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు అధ్యాపకుల కు సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ ఎక్కువగా చూడటం వలన కంటి చూపు దెబ్బతింటుంది కావున మొబైల్ చూడటం తగ్గించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అరుణ్ కుమార్, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ సిబ్బంది విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాలికలకు రక్త పరీక్షలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఏపీ మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బాలికలకు కోనంపేట వైద్య సిబ్బంది గురువారం రక్త పరీక్షలు నిర్వహించారు. సందర్భంగా ఎంఎల్ హెచ్పి కుమారి మాట్లాడుతూ బాలికల్లో రక్తంలో హిమోగ్లోబిన్ నిర్ధారణకు రక్తహీనత గుర్తింపు పరీక్షలు నిర్వహిస్తున్నామని హిమాగ్రోబిన్ శాతం తక్కువగా ఉన్న బాలికలను గుర్తించి వారిలో హిమాగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న బాలికలను గుర్తించి వారికి ప్రతి గురువారం ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్లు వేస్తామన్నా రు. బాలికలు పౌష్టిక ఆహారాలు ఆకుకూరలు తీసుకోవాలని ఆమె సూచించారు. అంతేకాకుండా రక్తహీనత పెరిగేందుకు మంచి పదార్థాలు తీసుకోవాలన్నారు. హిమాగ్లోబిన్ పెరగాలంటే మంచి పదార్థాలతో పాటు ఆకుకూరలు ఎక్కువగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఏ పర్యవేక్షకులు సుబేయ కార్టూన్ ఉమామహేశ్వరి ఆశ కార్యకర్తలు పిడి సోమశేఖరు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం ఉచిత ఆటో సర్వీసులు

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణ కేంద్రంలోని బలిజ పల్లె లో వెలిసిన గంగమ్మ తల్లి జాతర జరుగుతున్న సందర్భంగా గురువారం జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో 50 ఉచిత ఆటో సర్వీస్‌లను ఏర్పాటు చేసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న బలిజపల్లి గంగమ్మ తల్లి అన్నారు. అటువంటి గంగమ్మ తల్లి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం తన వంతు సహాయంగా జనసేన ఆధ్వర్యంలో ఉచిత ఆటో సర్వీస్ లను ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, భాస్కర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## బలిజపల్లె గంగమ్మను దర్శించుకున్న టిడిపి నేత చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రం లోని బలిజ పల్లె శివారులో వెలసిన శ్రీ బలిజపల్లె గంగమ్మ తల్లి అమ్మవారి జాతర సందర్భంగా గురువారం నియోజకవర్గ సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు తెలుగు సాంప్రదా యం ప్రకారం చీర సారె మరియు పసుపు కుంకుమలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారి మహిమను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగన్ రాజు యువసేన ఆధ్వర్యంలో మంచినీళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం జగన్ రాజు యువసేన ఆధ్వర్యంలో యువకులు 5 వేల మంచినీళ్ల బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు బండారు బాలయ్య,సీనియర్ నాయకులు జీవి సుబ్బరాజు, సుబ్బరాజు, శేషారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,యువ నాయకుడు సూర్యనారా యణ రాజు,తెలుగు యువత పట్టణ ప్రధాన కార్యదర్శి సుహేల్, ఎన్టీఆర్ కాలనీ హరికృష్ణ, వినోద్ రెడ్డి,నాగేంద్ర తులసి,వెంకటేష్ యాదవ్, మణికంత, రామారావు నాయుడు, గణపతి,వీరేంద్ర, హరి,చోటు, వెంకటేష్, సుభాన్,సాయి హేమంత్, ఆరిఫ్, ఖధీర్ సతీష్ పెద్ద ఎత్తున యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరం పేదలకు వరం

విశాలాంధ్ర -రామాపురం: మండలం స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఆవరణంలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిరు పేద ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని లక్కీరెడ్డి పల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ పట్టణాల్లో ఉన్న కార్పొరేట్ వైద్యశాలల్లో క్షణం తీరిక లేకుండా వైద్యపరీక్షలు నిర్వహించే ఎస్వి అరవింద్ కంటి ఆసుపత్రి తిరుపతి (మదురై ) డాక్టర్ల బృందం ఉచిత వైద్య శిబిరానికి తరలివచ్చి అన్ని పరీక్షలు చేసి సామాన్య ప్రజలకు సేవలు చేయడమే కాక మందులు కూడా ఉచితంగా అందించారని, వీరి సేవలు ఎన్నటికీ మరువలేమని వైద్య అధికారులను అభినందించారు. మాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చేర్మెన్ కర్ణపు విశ్వనాథ్ రెడ్డి, జడ్పీటీసి మాసన వెంకటరమణ, వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ అయోధ్యపురం నాగభూషణ్ రెడ్డి,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు,పెద్దిరెడ్డి, చిన్నరెడ్డి, అమర్నాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నాటుసారా స్వాధీనం.. ఒకరు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు: 5 లీటర్ల సారాయి స్వాధీనం తో పాటు ఒకరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ.గురుప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు పీలేరు నుండి తిరుపతి కి పోవు బస్ రోడ్ లో గల రామానాయక్ తాండా క్రాస్ వద్ద దాడులు చేయగా పీలేరు మండలం గుడరేవుపల్లి పంచాయతీ తాండ కు చెందిన బి.రమణ నాయక్ అనే అతను 5 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం అయినదని తెలిపారు.ఈ దాడులలో పీలేరు ఎస్ఈబి ఎస్ ఐ లక్ష్మి నరసయ్య, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ యోగానంద, కానిస్టేబుల్ లు లోకేష్, సుధాకర్, బాలకృష్ణ లు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రజలకు వరం : ఎంపీపీ

విశాలాంధ్ర - వీరబల్లి : జగనన్న సురక్ష పథకం ప్రజలకు ఒక వరం లాంటిదని ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని తాటిగుంటపల్లి పంచాయతీ వీరబల్లి పంచాయతీలలో జగనన్న సురక్ష పథకం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా మొదట తాటి గుంటుపల్లి పంచాయతీ సచివాలయం దగ్గర ఆ పంచాయతీ సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు అదేవిధంగా వీరబల్లి పంచాయతీలో ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీపీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పలువురు నాయకులు మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు సమస్యలు తీర్చడమే కాకుండా ప్రజలకు వరాల జల్లులా ఉందని చెప్పారు ఉచితంగా ప్రజలకు కావలసిన 11 రకాల సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. వాలంటీర్ల పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. ప్రజల సమస్యలను తీర్చుటకు ఇంటి దగ్గరికి వెళ్లి వారి సమస్యలను గుర్తించి పరిష్కరించుటకు వాలంటీర్లు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని వారు చెప్పారు. అనంతరం ప్రజలకు సంబంధించిన వివిధ రకాలైన పత్రాలను సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శివరాం, తాటి గుంటపల్లి ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, విఆర్ విద్యాసంస్థల యజమాని వెంకట్రామిరెడ్డి, మండల వైసీపీ నాయకులు వీరనాగిరెడ్డి, తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో మల్లేశ్వరి, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని విఆర్ఎల ధర్నా

విశాలాంధ్ర-పీలేరు: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలి పే స్కేల్ను అమలు చేయాలి అంటూ పీలేరు వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడు తూ రాష్ట్ర సంఘ నాయకత్వం పిలుపుమేరకు జూలై 20 21 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమం చేపట్టమన్నారు. అందులో భాగంగా పీలేరులో సైతం వీఆర్ఏల ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా ప్రజాసేవలో ఉంటూ చాలీచాలని జీతాలతో ఇబ్బందు లు పడుతున్నామని తెలిపారు. అంతేకాకుండా ఉద్యోగ భద్రత లేని ఉద్యోగాలతో కుటుంబాలలో అభద్రతాభావంతో ఆవేదన చెందుతున్నామని వ్యక్తపరిచారు. తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించి పేస్ కేలు నమోదు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు కె.నాగరత్నం, ఉపాధ్యక్షుడు జి రమణ, కార్యదర్శి మాధవి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని శెట్టిగుంట గ్రామపంచాయతీ పరిధిలోని జ్యోతికాలనీ సమీపంలోని కడప రేణిగుంట జాతీయ రహదారి పై గురువారం మైసూరువారిపల్లి కి చెందిన కారుమంచి జితేంద్ర (23), శెట్టిగుంట కు చెందిన యర్రగుండ్ల మురళి ఇద్దరు మోటర్ బైక్ మీద వెలుతున్న సమయం లో అదుపుతప్పి రోడ్డు మీద పడిపోవడంతో కారుమంచి జి.తేంద్ర మృతి చెందాడు. యర్రగుండ్ల మురళి గాయాలకు గురయ్యాడు. మెరుగైన వైద్యం కోసం తిరుపతి అమర హాస్పిటల్ కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామ రక్ష: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- రామాపురం : జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామ రక్ష అని. వైయస్సార్‌ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం రామాపురంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపులో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వందశాతం అర్హులకు సంక్షేమ పథకాలు అందచేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రవేశ పెట్టారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్పందన, జగనన్నకు చెపుదాం కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోం దన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్రమాలుకు కొనసాగింపుగా, రాష్ట్రంలో మిగిలిన 1 శాతం మంది ప్రజల్లో కూడా ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే..వారికి పథకాలును అందించడంతో పాటు అవసరమైన సర్టిఫికెట్లును జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ప్రతి వాలంటీర్,గృహ సారధి, సచివాలయ,మండల స్థాయి అధికారులు ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల న్నారు. ప్రభుత్వ పథకాలు, సేవలు అందుకోవడం కోసం అవసరమైన సర్టిఫికెట్లు క్యాస్ట్, ఇన్ కం, బర్త్, డెత్, మ్యారేజ్, ఫ్యామిలీ, లావాదేవీ మ్యుటేషన్లు(భూ హక్కు పత్రాలు), ఆధార్ కార్డుకు ఫోన్ నంబర్ అనుసంధానం, పంట సాగు కార్డులు, కొత్త రేషన్ కార్డు, లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు ఇలా అన్ని రకాల సర్టిఫికెట్లను ప్రభుత్వం జగనన్న సురక్ష పథకం ద్వారా ఉచితంగా అందిస్తోందన్నారు. 14 ఏళ్ళ చంద్రబాబు హయాంలో చెప్పుకునేదానికి శాశ్వత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యాలయాలలో లంచాలు అనే మాట వినపడకూడదు, కనపడకూడదన్నారు. లంచాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఏఒక్క సంక్షేమ పథకాన్ని నిలుపుదల చేయకుండా, సంక్షేమ క్యాలెండర్ ను అమలు చేస్తుండడం గొప్పవిషయ మన్నారు. మాజీ ఎంపిపి మండల కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి, జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, సర్పంచ్ నాగభూషన్ రెడ్డి, వైస్ ఎంపిపి బాబు మాట్లాడుతూ పేదలకు వరంలా జగనన్న సురక్ష కార్యక్రమం ఉపయోగపడుతోందన్నారు. యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందన్నారు.వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి (బాబు) మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, మాజీ ఎంపిపి నక్కా నారాయణ, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచులు రామాంజులు, వెంకట రెడ్డి,మునీర్, ఆయూబ్ ఖాన్, శివయ్య, నాయకులు రేఖం నారాయణ,రఘు, ముంగర సుబ్బ య్య, గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, యోగాంజులు రెడ్డి, నాగబసిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, పొత్తుకూరుపల్లె రవీంద్ర, సూరక వాండ్లపల్లె అమరనాధ రెడ్డి, కుమ్మర సుబ్బయ్య,సూరయ్య ,మాజీ సర్పంచులు రామకృష్ణ, శ్రీరాములు, నాయకులు సత్య యాదవ్,ఆదిరెడ్డి పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో మామిడి మొక్కలు ఎవరివి?

### ఇందిరమ్మ కాలనీ రీసర్వేకు తహశీల్దార్ ఆదేశించిన

విశాలాంధ్ర -గుర్రంకొండ: మండల సర్వసభ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సీతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశంలో అజెండాలోని పలు శాఖల పనితీరు పై చర్చించారు ఇందులో భాగంగా గుర్రంకొండ పట్టణంలో గత మూడు నెలలుగా పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం అందడం లేదని సభా దృష్టికి సభ్యులు తీసుకువచ్చారు అలాగే జగనన్న కాలనీలో మధ్యలో మామిడి మొక్కలు నాటారని వాటిని తక్షణమే తొలగించాలని జడ్పిటిసి ముక్తియార్ సమరీన్ కోరారు ఇంద్రమ్మ పాత కాలనీలో అక్రమార్కులు ఇండ్ల పట్టాలను కబ్జా చేస్తున్నారని ఎంపీటీసీ కదిరుల్ల తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు స్పందించడం తహసిల్దార్ వీటిపై క్షమించరు చేపట్టమని హామీ ఇచ్చారు ఏవో రైతులందరూ ఎంపీసీఐ లింకు చేపించుకోవాలన్నారు ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించుకోవడానికి సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నది ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని సభ్యులు గ్రామాల లో సమస్యలను తెలపాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్పీకే చైర్మన్ జయచంద్ర రెడ్డి తహసిల్దార్ ఖాజాబీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఉన్నతాధికారులు ఎంపీటీసీ సర్పంచులు పాల్గొన్నారు.

## గైనకాలజీ, ఆప్తమాలజీ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర- మదనపల్లి: ఆరోగ్యం మెడికల్ సెంటర్111 సంవత్స రాలు పురస్కరించుకొని వార్షికోత్సవ సందర్భంగా ఆప్తమాలజీ గైనకాల జీ సెంటర్లను బిషప్ వరప్రసాద్ ప్రారంభించారు. వైద్య విభాగంలో దక్షిణాదిలో ప్రసిద్ధిగాంచిన ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ టీవీ ముందు కనుగొని పేద ప్రజలకు ఉచిత సేవ అందించారు. బ్రిటిష్ కాలం నుంచి ఇక్కడ వైద్య సేవలు అందించడంతో చుట్టుపక్క రాష్ట్రాల నుంచి ఇక్కడ టీవీ వైద్యం తీసుకునేవారు. బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకలను బిషప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంతో చరిత్ర కలిగిన ఆరోగ్య వరంలో పేదలకు ఎల్లవేళలా సేవలందిస్తూ పేద ప్రజలకు అండగా నిలిచిన ఆరోగ్యం మెడికల్ సెంటర్ మరో రెండు కేంద్రాలకు ప్రారంభించడం చుట్టుపక్క ప్రజలు సంతోష వ్యక్తపరుస్తున్నారు. పేద ప్రజల సేవే ఈ సెంటర్ యొక్క ప్రాముఖ్యత ఈ కార్యక్రమంలో బిషప్ వరప్రసాద్ భారతి డైరెక్టర్ రవీంద్ర డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ తొలి మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర- పీలేరు: రాజమహేంద్ర వరంలో టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం,రాష్ట్ర ప్రజల కోసం, వారి శ్రేయస్సు కోసం ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా ప్రవేశపెట్టిన తొలి మేనిఫెస్టో( మహాశక్తి)కరపత్రాలను ఐటిడిపి యూత్ అధ్యక్షులు ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా నల్లరి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐటీడీపీ యూత్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పల్లె పల్లెనా ప్రతి ఇంటింటా తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన నూతన సంక్షేమ కార్యక్రమాల పట్ల వారికి అవగాహన కల్పించి విస్తృత ప్రచారాన్ని నిర్వహించి టిడిపి గెలుపుకు కృషి చేయాలని ఆయన ఉద్బోదించారు.

## యాసిడ్ వాడకంపై అవగాహన

విశాలాంధ్ర-పీలేరు:-బంగారు పని చేయువారు, వ్యాపారస్తులతో పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి స్థానిక పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రస్తుత కాలములో యాసిడ్ దాడులు ఎక్కువ జరుగుతున్నందున, మీరందరూ వృత్తి రీత్యా యాసిడ్ కలిగి వుంటారు కనుక వారి వద్ద వున్న యాసిడ్ ను ఎటువంటి పరిస్థితులలో ఇతరులకు ఇవ్వరాదని మరియు అమ్మరాదని, అంతే కాకుండా ఎటువంటి ప్రమాదములు జరుగకుండా వారి వద్ద వున్న సదరు యాసిడ్ మిక్కిలి భద్రముగానూ, జాగ్రత్తగానూ వుంచుకొనవలెనని, ఇందుకు తప్పి, వారు ఎటువంటి ప్రమాదమునకు గానీ లేదా నేరమునకు గానీ భాధ్యులు అయినట్లయితే కఠిన చర్యలు తీసుకొనబడతాయని తెలిపినారు. బంగారు షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానితుల సమాచారము వెంటనే తెలపాలని కొరినారు. ఎస్సై నరసింహుడు, జువెలరీ షాప్ , బంగారు పని చేసే వారు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో లబ్ధి



విశాలాంధ్ర -సుండుపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ గుణశేఖర్ పిళ్లై పేర్కొన్నారు. మండల పరిధిలోని తిమ్మసముద్రం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లు అందజేస్తారని అవసర మైన ప్రజలు వాలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసు కోవాలన్నారు. అనంత రం తాసిల్దార్ రవి, ఎంపీడీవో రామచంద్రలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ప్రజలందరూ ఈ జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అవసరమైన సర్టిఫికెట్లు తీసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇస్మాయిల్, వైకాపా నాయకుడు రెహమాన్ ఖాన్, డిటి సురేంద్రారెడ్డి, ఈఓపిఆర్డి సురేష్ బాబు, సింగల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ యాస్మిన్, ఎంపీటీసీ చంద్రకళ, సెక్రటరీ ఆనంద్, విఆర్ఓ విజయలక్ష్మి, చంద్రమౌళీశ్వర స్వామి, ఆలయ చైర్మన్ శంకర్, అధికారులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా 116 వ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు గురువారం కడప నగరంలోని ఏడు రోడ్ల సమీపంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా బ్యాంకు వ్యవస్థాపకులు మహారాజా రెండవ సయాజీరావు గైక్వాడ్ చిత్రపటానికి సీనియర్ మేనేజర్ కే.మధుమోహన్ నగర ప్రముఖులు పోతుల వెంకటరామిరెడ్డి, వై.సంజీవరెడ్డి, బ్యాంక్ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు సీనియర్ మేనేజర్ కే.మధుమోహన్ మాట్లాడుతూ ఖాతాదారుల సహకారం వల్లే బ్యాంక్ ఆఫ్ బరోడా గణనీయమైన ప్రగతి సాధించిందని తెలిపారు. ఖాతాదారులను దేవుళ్ళుగా భావించి అన్ని రకాల సేవలను అందిస్తున్నామని అన్నారు. త్వరలో పేపర్ లెస్ బ్యాంకింగ్ కు వెళ్తున్నామనీ, అన్ని రకాల రుణాలను, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ల ద్వారా ఖాతాదారులు ఇంటి దగ్గర నుంచే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రథమ కర్తవ్యం అనీ, అతి తక్కువ వడ్డీరేట్లకే కారు, పర్సనల్, వ్యాపార రుణాలను అందిస్తున్నామనీ ఆయన తెలిపారు. అనంతరం పోతుల వెంకట్రామిరెడ్డి, వై.సంజీవ రెడ్డి లను బ్యాంక్ మేనేజర్ శాలువా, బుకె లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్రెడిట్ ఆఫీసర్లు జే.రాజా, బి.శిల్ప, ఆపరేషన్ ఆఫీసర్ బి.రత్నాలు, బ్యాంక్ సిబ్బంది వాని, అంజనేయులు గౌడ్, షాకీర్, రాజేష్, సౌజన్య, పీరయ్య, మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## రైతులు ఉద్యాన పంటలపై మక్కువ చూపాలి



విశాలాంధ్ర - వల్లూరు : రైతులు ఉద్యాన పంటలపై మక్కువ చూపాలని కడప పిడి యదు భూషణ్ రెడ్డి అన్నారు. గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వల్లూరు మండలంలో చేపడుతున్న వివిధ పనుల్లో జిల్లా నీటి యాజమాన్య సంస్థ డ్రామా పిడి యదు భూషణ్ రెడ్డి ఆకస్మికంగా తనకి చేయడం జరిగింది.మండల కేంద్రంలోని ఆదినిమ్మాయిపల్లి, పుత్త చిన్నయపల్లి, గాలివారిపల్లి ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పండ్ల తోటలో ఆయన పరిశీలించారు. రైతులు పెంచుతున్న మామిడి ,చీని చెట్లు నాటిన రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రైతులకు పండ్ల తోటలపై సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ రైతులకు ఉపాధి పథకం కింద రావాల్సిన అమౌంట్ ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లోకి జమ అయ్యే విధంగా చూడాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. అలాగే మండలంలో మంజూరు అయిన రైతులు అందరికీ తొందరగా పండ్ల మొక్కలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఏపీడి జయసింహ, ఏపీవో పార్థసారథి, ఈసీ అంజలి, టిఏ రెడ్డయ్య, ఎఫ్ఏ ఓబయ్య, పావని ,చెన్నకేశవ, రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ వై. ఎస్.అర్. పట్టణ ఆరోగ్య కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలి: డిపీఎంవో



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: డాక్టర్ వై. ఎస్.అర్. పట్టణ ఆరోగ్య కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకుందామని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డి.పి. ఎమ్.ఓ.)డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. గురువారం మధ్యాహ్నం డాక్టర్ లోకవర్ధన్ రాయచోటి మున్సిపాలిటీ 21వ వార్డు లోని కే. రామాపురం లోని డాక్టర్ వై. ఎస్.ఆర్.పట్టణ ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ డాక్టర్ వై. ఎస్.ఆర్.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓ.పి.సంఖ్య పెంచాలని వార్డ్ వాలేంటీర్లు, ఆశాకార్యకర్తలు ద్వారా వై. ఎస్.ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందించు సేవలు గురించి ప్రతీ ఇంటికి సమాచారం అందించాలని కోరారు.ప్రతి వై. ఎస్.ఆర్.పట్టణ ఆరోగ్య కేంద్రం లో 172 రకాల మందులు 60 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వీటిల్లో బి.పి,షుగర్ ,మలేరియా, డెంగీ ,హెచ్.బి ,హిమతాలజీ,సీరాలజీ,క్లినికల్ పాతాలజీ, థైరాయిడ్, లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు ఉన్నాయని తెలిపారు.అనంతరం రికార్డ్స్,ల్యాబ్ ,స్టోర్స్ ,లబెర్ రూమ్,మైనర్ ఓ.టి గదులను పరిసెర్లించి సూచనలు చేశారు.ప్రతీ పట్టణ ఆరోగ్య కేంద్రమునకు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకుని నెలవారీ సమావేశంలో ఆస్పత్రి అభివృద్ధి కి రోగులకు కావలసిన సౌకర్యాలు పై తీర్మానాన్ని చేసి నిధులు ఖర్చులు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో వైద్యులు వాసీమ్ ,హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులంతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు



రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

విశాలాంధ్ర -పీలేరు : పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురంలోని ప్రభుత్వ మైనారిటీ గురుకుల పాఠశాలలో అభ్యసించే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. బుధవారం స్థానిక మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. ఆర్. మంజుల సూచనల మేరకు ఉపాధ్యాయులు అడ్మిషన్ల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ డైరెక్టర్ కలీమ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రత్యేక కృషితో 2003లో ఈ గురుకుల పాఠశాలను ప్రారంభించడం జరిగిందని, ఈ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన విద్య అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రంలోనే సీబీఎస్ఈ సెంట్రల్ సిలబస్ అమలులో ఉన్న తొలి మైనారిటీ గురుకుల పాఠశాలగా ఈ పాఠశాల గుర్తింపు పొందిందని , ఈ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో అడ్మిషన్లు నిర్వహిస్తున్నప్పటికీ ఉర్దూను ఫస్ట్ లాంగ్వేజ్ గా బోధిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతిలో అడ్మిషన్లు చేపడుతున్నట్లు, ఎలాంటి ఎంట్రన్స్ టెస్ట్ , రుసుములు లేకుండా ఉచితంగా అడ్మిషన్లు చేపడుతున్నట్లు, ఇక్కడ చేరే విద్యార్థులకు ఉచిత విద్య ,వసతి, భోజన సదుపాయాలు, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తల్లితండ్రులు ఐదో తరగతి విద్యాభ్యాసం కోసం తమ పిల్లలను ఈ గురుకుల పాఠశాలలో చేర్పించాలని, మరిన్ని వివరాల కోసం 9866559649 మొబైల్ నెంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ బాషా, రిటైర్డ్ హెడ్మాస్టర్ జవాద్ హుస్సేన్ సాహెబ్, ఉపాధ్యాయులు జీలాని, సయ్యద్ ఆజం, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర- కలికిరి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎపిటిఎఫ్ పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని కుమార్ యాదవ్ తెలిపారు. కలికిరిలో ఎపిటిఎఫ్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు అహ్మద్ ఇలియాజ్ అధ్యక్షత వహిం చగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అదనపు కార్యదర్శి చెంగల్రాయ మందడి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యచరణలపై అవగాహన, ఉపాధ్యా యుల సమస్యలను నిరంతరం గుర్తించటం, పరిష్కారానికి నాయకత్వాలు కృషి చేయడం, సంఘాన్ని మండలాలవారీగా విస్తరించే వ్యూహాలపై చర్చ ఉపా ధ్యాయ బదలీలకు దరఖాస్తు చేయడం, బదలీల వ్యవహారంపై పలు సందే హాలు, సమాధానాలు మొదలగు అంశాలపై ఉపాధ్యాయులతో కూలంకష చర్చా కార్యక్రమం నిర్వహించబడినట్లు ఆయన తెలిపారు. ఇందులో ఉపాధ్యాయులు కోరిన పలు డిమాండ్, సందేహాలను నమోదుచేసుకుని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలకు తెలిపి, ప్రభుత్వంతో జరిగే చర్చలలో లేవనెత్తి స్పష్టత ఇవ్వాలని ప్రతిపాదించిన్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సహదేవ, రెడ్డమోహన్, శంకర్, మురళి, చంద్రయ్య, వేణుగోపాల్, ప్రతాప్, సంషుద్దీన్, జనార్దన్, సుబ్రహ్మణ్యం, మహ్మద్ రఫీ, రమణ మరియు విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నిరసనదీక్ష

విశాలాంధ్ర రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని తాహశీల్దారు కార్యాలయం ఎదుట గురువారం గ్రామ రెవెన్యూ సహాయకులు(విఆర్ఎ) నిరసన దీక్ష చేపట్టారు. లక్ష్మీకర్, బత్తిన యల్లయ్య, సుబ్రమణ్యం,కుమార్ తదితరులు ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన దీక్ష లో కూర్చోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ప్రధాన డిమాండ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సీనియారిటిని బట్టి పదోన్నతులు ఇవ్వాలన్నారు. డిఎ 1000 రూపాయలు తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.అటెండర్ ,వాచ్ మెన్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్ పరిష్కరించే వరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలి

- దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో మోట నవీన్ అనే గిరిజన యువకుడిని, తీవ్రంగా కొట్టి గాయపరచడమే కాకుండా, తల మొహముపై మూత్ర విసర్జన చేయడం, సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉందని, తక్షణం నిందితులపై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం చట్టం ద్వారా కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని కోరుతూ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ నాయకత్వంలో రాయచోటి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సుధీర్ కుమార్ మాట్లాడుతూ జూన్ 19వ తారీఖున ఒంగోలు పట్టణానికి సమీపంలో ఉన్న కిమ్స్ ఆసుపత్రి వద్ద మోట నవీన్ అనే గిరిజన యువకుడి పై మన్నె రామాంజనేయ చౌదరి తో పాటు మరో ఆరుగురు అత్యంత పాసివేకంగా దాడి చేసి, రక్తపు మడుగులో పడి ఉన్న నవీన్ పై మూత్ర విసర్జన చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడని వెంటనే పట్టుకొని అందరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బాధిత కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించడంతోపాటు, ప్రభుత్వము నుండి తగిన సహాయ, సహకారాలు అందించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కోశాధికారి సుధాకర్ పాల్గొన్నారు.

# చేనేతల ఆర్థికాభివృద్ధికి వైయస్సార్ నేతన్న నేస్తం

- అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 6937 మంది చేనేత కార్మికులకు రూ.16.64కోట్ల మేర లబ్ధి- కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చేనేతల ఆర్థికాభివృద్ధికి వైయస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21న తిరుపతి జిల్లా వెంకటగిరి నందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా 2023 - 24 సంవత్సరానికి ఐదో విడతగా వైయస్సార్ నేతన్న నేస్తం పథకం ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. సదరు ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాయచోటి కలెక్టరేట్ నందలి వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా నందలి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, చేనేత లబ్ధిదా రులందరి సమక్షంలో వర్చువల్ విధానంలో వీక్షించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 2019 నుండి అమలు చేస్తున్న ఈ వైయస్సార్ నేతన్న నేస్తం పథకం కింద సొంత మగ్గం కలిగి ఉండి, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న చేనేత కార్మికులు అర్హులన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఒక ఇంటిలో ఒక చేనేత కార్మికుడిని లబ్ధిదారుగా పరిగణించబడునని... ఒక్కొక్క చేనేత కార్మికుడికి రూ.24 వేలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సహాయం వారివృత్తి లో పెట్టుబడి సహాయంగా ఉపయోగించుకునేందుకు ఉద్దేశించబడిం దన్నారు. ఇందులో భాగంగా 2023-24 లో ఐదవ విడతగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 6937 మంది చేనేతలకు రూ.16.64 కోట్ల మేర లబ్ధి చేకూరు తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలలో ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలో ఉన్న గిరిజన సమీకృత గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయక రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో చలగా టమాడుతుందని, వెంటనే ఖాళీ గా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలేషా డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 190 ట్రైబల్ గురుకుల పాఠశాలలకు గాను 50 వేలకు పైగా విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారని కానీ వారికి అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేక ఉత్తీర్ణత శాతం తగ్గిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య ఈనాటిది కాదని గత ఐదు ఆరు సంవత్సరాల నుండి కూడా ఈ సమస్య ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని వారు తెలిపారు ఒకపక్క గురుకుల పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేకపోగా మరో ప్రక్క ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటునే వారు దుయ్యబట్టారు. ఒక్కొక్క పాఠశాలలో మూడు నుంచి నాలుగు సబ్జెక్టులకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఉన్నటువంటి ఉపాధ్యాయుల చేత లేని సబ్జెక్టుల విద్యను బోధిస్తున్నారని దీనివల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క పాఠశాలల్లో దాదాపు 200 నుంచి 300కు పైగా విద్యార్థినీలు విద్యను అభ్యసిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థులు నాణ్యమైన విద్య అందుతుందని నమ్మకంతో ట్రైబల్ గురుకుల పాఠశాలలో చేరితే ఇక్కడ మాత్రం దినం అందించడంలో ఫలితం శూన్యమని వారు వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల పైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలోనైనా కూడా భర్తీ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు సమీర్,రమణ,పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో గిరిజన యానాది నాయకుని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు : స్థానిక మండలం, దొడ్డిపల్లి పంచాయితీ, శ్రీ లక్ష్మి వృద్ధాశ్రమంలో బుధవారం ఉదయం గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాసులు 53వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..ఈ సందర్భంగా కేకు కట్ చేసి వృద్ధులకు పంచి పెట్టారు. పులి శ్రీనివాసులు శ్రీ లక్ష్మీ వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులైన బియ్యం,ఉప్పు, పప్పు, కూరగాయలు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తనకు జన్మనిచ్చిన తల్లి దండ్రులను పువ్వుల్లో పెట్టి చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పిస్తే రేపు కూడా మనకు అదే గతి పడుతుందని అన్నారు. లక్ష్మి వృద్ధాశ్రమం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పై కార్యక్రమంలో ఎర్రవారి పాలెం మాజీ ఎంపీపీ ఓబులేసు (బాబు), జె కొండయ్య, చెప్పండి నందలూరు కొండయ్య, యువ యానాది నాయకుడు తిరుపతి లోకేష్, సుబ్బు, జనార్ధన రెడ్డి, ప్రసాద్, ఇస్మాయిల్, శ్రీ లక్ష్మి వృద్ధాశ్రమం నిర్వాహకులు విజయకుమారి ,గిరిజన యానాది నాయకులు పాల్గొన్నారు.

## నూతన పరిశోధనలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-కురబలకోట : స్థానిక మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు అయిదు రోజుల పాటు జాతీయ స్థాయిలో ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటీస్ ఇన్ డిఫెన్స్ సెక్టార్స్ డిఫెన్సరీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సమ్మిట్ను ఏర్పాటు చేశారు. దేశ నలుమూల నుంచి విద్యార్థులు, పరిశో ధకులు, అధ్యాపకులు, డిఫెన్స్ రంగంలో గల మేధావులు పాల్గొన్నారు. రక్షణ రంగంలో నూతన పరిశోధనలపై చర్చ, పరిశోధన రంగాన్ని అన్వేషించ దానికి, సహకరించడానికి ఈ సమ్మిట్ను నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ముఖ్య అతిథిగా సైంటిస్ట్ డాక్టర్ షణ్ముగరాజు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు నూతన పరిశోధనలపై దృష్టి సారించి, దేశానికి ఉపయోగపడే పరిశో ధనలు చేయాలనీ అన్నారు. డిఫెన్స్ శాస్త్రవేత్త డాక్టర్ కె. రవిచంద్రన్ మాట్లాడుతూ డిఫెన్స్ రంగంలో రూ.70వేల కోట్లు విలువ చేసే 390 ప్రాజెక్టులు డిఆర్డిఓలో ఉన్నాయని ఇతర దేశాలకు డిఫెన్సు సంబంధిచిన ఆయుధాలను మనమే సరఫరా చేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో మెక ఎనికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మణరావు, సిఎఫ్ఓ డాక్టర్ ఈశ్వర్, అకాడమిక్ అడ్వైజర్ కృష్ణరావు, అసోసియేట్ డీన్ డాక్టర్ తులసీరామ్ నాయుడు, కన్వీనర్ డాక్టర్ ఐ. అరుణ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ముఖ్యం

విశాలాంధ్ర-కలికిరి : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ఉపాధ్యాయులకు ముఖ్యమని బయాలజీ ఉపాధ్యాయురాలు అరుంధతి తెలిపారు. జడ్పి హెచ్ఎస్ చదివేవాండ్లపల్లి ఇంద్రమ్మ కాలనీ స్కూల్లో పనిచేస్తున్న బయాలజీ టీచర్ ఎవి. అరుంధతి తన సొంత నిధులతో విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు, ఉపాధ్యాయుడు జగన్మోహన్ పెన్నులు, విద్యా సామగ్రిని పదవ తరగతి విద్యార్థులకు వితరణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా చదువుకునే పేద విద్యార్థులు ఆర్థిక స్తోమత లేక ఉన్నత చదువులు చదవలేక చదువులకు దూరం అవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి దాతలు ఆర్థిక సహాయం చేస్తే వారు మరింత ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంపత్, ప్రకాష్, పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గాలివీడు: అర్హులదరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కన్నారు.గురువారం మండంలోని అరవీడు గ్రామ పంచాయతీ లోగడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం రెండవ రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, వైస్ ఎంపిపి యదు భూషణ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఖాదర్ మోహిద్దీన్(ఎస్ కే) స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు.మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను నెరువేరుస్తున్నామని ప్రజలకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.అనంతరం అరవీడులో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దైవాదీనం,ఎంపిడిఓ శ్రీనివాసులు రెడ్డి,ఈఓపిఆర్డీ శేఖర్ నాయక్,లక్కిరెడ్డి పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగ భూషణ్ రెడ్డి,మండల జె.సి.ఎస్ కన్వీనర్ ఖాదర్ మోహిద్దీన్, కో ఆప్షన్ మెంబర్ నిజాం వలి, ,సచివాలయ కన్వీనర్ శంకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ హరినాధ రెడ్డి, నూలివీడు సర్పంచ్ ఉమాపతి రెడ్డి పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా గురువారం కడప నగరంలోని రామాంజనేయ పురం వద్ద ఉన్న అమ్మఒడి అనాధ ఆశ్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు సిబ్బంది నిత్యవసర సరుకులను వితరణ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ కాంతారావు, సీనియర్ మేనేజర్ కే.మధుమోహన్, బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్ లు మాట్లాడుతూ మా బ్యాంకు 106వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మ ఒడి అనాధ శరణలయంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టా మన్నారు. అందులో భాగంగా 20 బస్తాల బియ్యం కందిపప్పు శనగపప్పు పంచదార బెల్లం నూనె తదితర నిత్యవసర వస్తువులు అందించ మన్నారు. ప్రతి ఒక్కరు ఈ అనాధ శరణాలయానికి తోడ్పాటు అందించా లన్నారు. ఖాతాదారుల సహకారం వల్లే బ్యాంక్ ఆఫ్ బరోడా గణనీయమైన ప్రగతి సాధించిందని తెలిపారు. ఖాతాదారులను దేవుళ్ళుగా భావించి అన్ని రకాల సేవలను అందిస్తున్నామని అన్నారు. అనంతరం అమ్మ ఒడి శాశ్వత కమిటీ మెంబర్లు షబ్బీర్ హుస్సేన్ ఉమామహేశ్వరయ్యలు మాట్లాడుతూ ఈ అమ్మ ఒడి అనాధ శరణాలయానికి బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ సిబ్బంది చేసిన సహాయం ఎంతో మరువలేనిదని తెలిపారు ఇలాగే ఈ అనాధ శరణాలయానికి ముందుకెళ్లాలంటే ఇలాగే ప్రతి ఒక్కరు చేయి తన ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది రత్న, శిల్ప, సౌజన్య, వాణి, కవిత, రోజా, రేవంత్, షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలతోనే విజ్ఞాన సుమ గంధాలు

పీలేరు గ్రంథాలయ అధికారి అమరనాథ్ వెల్లడి

విశాలాంధ్ర-పీలేరు: గ్రంథాలయాలతోనే విజ్ఞాన సుమ గంధాలుగా వెల్లడవుతాయని, అవి వెదజల్లుతాయని తద్వారా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు గ్రంథాలయ అధికారి అమరనాథ్ వెల్లడించారు. గురువారం స్థానిక గ్రంథాలయ కార్యాలయంలో కలకడ గ్రంథాలయాధికారి అమర్నాథ్,కలికిరి గ్రంథాలయ అధికారి విజయకుమార్ లతోపాటు ఆయన సమావేశపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈ ఏడాది 49 గ్రంథాలయాల్లో వ్యసన శిక్షణ శిబిరాలను గ్రంథాలయ జిల్లా చైర్పర్సన్ మధుబాల తర్వాత ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు విద్యార్థులకు పాఠకులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు దీంతో విజ్ఞానం మానసిక వికాసం కోసం ఈ పుస్తకాలు ఎంతో దోహదపడ తాయన్నారు అంతేకాకుండా పోటీ పరీక్షలకు సాంకేతికత పెంపొందించే పుస్తకాలను వినియోగించుకోవాలని కోరారు గ్రంథాలయాల మరమ్మతులకు మౌలిక సదుపాయ లా కల్పనకు నూతన భవన నిర్మాణాలకు సిబ్బంది కొరతను భర్తీ చేసినందుకు చైర్పర్సన్ చర్యలు చేపట్టారని పేర్కొన్నారు ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పీలేరు కలికిరి కలకడ గ్రంథాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే మేడా, జడ్పీ చైర్మన్ ఆకేపాటి

విశాలాంధ్ర -రాజంపేట:అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే వైయస్సార్సీపి ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. గురువారం రాజంపేట మండల కేంద్రంలోని ఆకేపాడు గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి (మురళి రెడ్డి) ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా కులమతా ప్రాంత పార్టీ బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికి మేలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్నారు. ఆకేపాడు గ్రామం నందు మొత్తం ఇళ్ల సంఖ్య1128, సర్వే పూర్తయిన ఇళ్ల సంఖ్య 926(82.98%) ఇన్కమ్ సర్టిఫికెట్స్ 86, క్యాస్ట్ సర్టిఫికెట్స్ 90, ఆధార్ మొబైల్ నెంబర్ లింక్ 20, మొత్తం సర్టిఫికెట్లు 245 జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధి దారు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట నారాయణ, తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపీడీవో బాలస్వామి, గ్రామీణ జెసిఎస్ కన్వీనర్ మంత్రం గంగిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కృష్ణారావు, రామ్మోహన్ నాయుడు, కన్వీనర్ వద్దే రమణ, జెడ్పిటిసి ప్రతినిధి దాసరి పెంచలయ్య, కో ఆప్షన్ సభ్యులు గౌస్ బాషా, వాలంటీర్లు సచివాలయం సిబ్బంది అధికారులు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిపై కత్తితో కుమారుడు దాడి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పట్టణంలోని కోటవీధికి చెందిన నంద్యాల రామయ్యపై ఆయన కుమారుడు లక్ష్మి నరసయ్య కత్తితో దాడి చేశాడు. ఆస్తి కోసం తండ్రి పైన కత్తితో కడుపుపై పొడిచి పారిపోయాడు. గాయపడ్డ రామయ్యను బంధువులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన కుమారుడు లక్ష్మీ నరసయ్యపై పోలీసులు కేసు నమోదు చేసి గాలింపుచర్యలు చేపట్టారు. కాగా సాయంత్రం మండలంలోని మార్కాపురం జంక్షన్ దగ్గర బస్సు కోసం వేచి ఉండంగా ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తన సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారు. వెంటనే బద్వేల్ కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

## మండల కో ఆప్షన్ నెంబర్ గౌస్ బాషాకు ఘన సన్మానం

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండల కో ఆప్షన్ నెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన షేక్ గౌస్ బాషాకు గురువారం ముస్లిం సోదరులకు ఎస్ఎస్ కళ్యాణ మండపంలో ఘనంగా సత్కరించి విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ గౌస్ బాషాను మండల కో ఆప్షన్ మెంబర్గా. ప్రతిపాదించి ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఆకే పాటి మురళి రెడ్డికి, ఎంపీటీసీలకు కృతజ్ఞతలు తెలిపారు.ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డికి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పో లా శ్రీనివాసులు రెడ్డికి ముస్లిం సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాజంపేట మండల కో ఆప్షన్ నెంబర్ గౌస్ బాషా మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించే దానికి పార్టీ నాయకులతో కలిసి మాట్లాడి పరిష్కరిస్తానని, అన్ని వేళల్లో ముస్లిం సోదరులకు అండగా ఉంటానన్నారు. తన మీద నమ్మకం ఉంచి పదవిని ఇచ్చినందుకు వైయస్సార్ పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మెంబర్ జి గు ల్జార్ భాష, ఏపీపీ నిజాం జానీ, వైయస్సార్ పార్టీ నాయకులు ముజఫర్ అహ్మద్, జాహిద్ అలీ, ఎస్ జి ఇనా యత్ పాల్గొన్నారు.

## బాలికల విద్య సమాజాభివృద్ధికి మూలం

- రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-పీలేరు: బాలికల విద్య సమాజా భివృద్ధికి మూలమని రాష్ట్ర మైనా రిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. ఇక్బాల్ అహ్మద్ ఖాన్ అన్నారు. గురువారం వాల్మీకిపురం మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల అడ్మిషన్ల కరపత్రాన్ని మహల్ లోని తన కార్యాలయంలో ఆయన ఆవిష్క రిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు, మరి ముఖ్యంగా బాలికల విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను, ముఖ్యంగా బాలికలందరినీ బాగా చదివించాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో బాలురతో సమానంగా బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, బాలికల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక గురుకుల విద్యాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోనే వాల్మీకిపురం మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో సీబీఎస్ఈ సెంట్రల్ సిలబస్ అమలు చేస్తున్నట్లు, అక్కడ అనుభ వజ్ఞులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన విద్య అందుబాటులో ఉందన్నారు. తల్లితండ్రులు బాలికలను ఈ పాఠశాలలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలన్నారు. అలాగే బాలికల విద్య విషయంలో పాఠశాల సిబ్బంది కూడా ప్రత్యేక శ్రద్ధతో వారిని ప్రోత్స హించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయులు జిలాని, ఆజం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లను అరికట్టండి

- రానున్న ఎన్నికల్లో వైసిపి పతనం ఖాయం
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీకి పతనం తప్పదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం సాయంత్రం పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిటీ ఇన్చార్జులు, ఐ టి డి పి యూత్ కన్వీనర్లు, అధ్యక్షులతో ఆయన సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా తారుమారు దొంగ ఓట్ల ప్రయత్నాలతో వైసీపీకి పతనం తప్పదని ఎన్నికల్లో వైసిపి దొంగ ఓట్లు వేయకుండా అడ్డుకట్ట వేయాలని ఆయన టిడిపి శ్రేణులకు కార్యకర్తలకు నల్లాల అభిమానులకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా టిడిపి విజయం సాధించేలా నాయకులు కార్యకర్తలు టిడిపి సైనికులు కష్టపడకుండా ఇష్టపడి పనిచేసి గెలిపించుటకు కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు. ఇందుకోసం ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి దొంగ ఓట్లను తొలగించాలని అన్నారు.వైసిపి నాయకులు వయస్సు లేని వారిని ఓటర్లుగా చేర్పించాలని కుతంతులు చేస్తున్నారని ఆరోపించారు.గ్రామాల వారీగా నాయకులతో మాట్లాడి పార్టీని బలోపేతం చేయాలనిసూచించారు. రాష్ట్రంలో దుర్మార్గుల పరిపాలన కొనసాగుతున్నదని 420,840ల పాలన అంతం చేయాలంటే ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు.రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో నూతన చేరికల విషయంలో టిడిపికి చెందిన ఓట్లు ఉంటే తీసేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఇందులో ప్రభుత్వ అధికారులు కూడా అటువంటి వాటికీ సహకరిస్తే తర్వాత భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఎక్కడ చూసినా భూకబ్జాలు, ఇసుక మాఫియా, మైనింగ్, అవినీతి అక్రమాలు తప్ప రాష్ట్ర అభివృద్ధి శూన్యమని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్యే లపై ఎటు చూసిన తీవ్ర వ్యతిరేకత ఉందని అరాచక పాలన అంతం చేయాలంటే ప్రతి టిడిపి కార్యకర్త గెలుపు వీర సైనికుల పనిచేసి జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వచ్చేటట్లు కృషి చేయాలని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల టిడిపి శ్రేణుకులు నాయకులు కార్యకర్తలు ఐటిడిపి యూత్ అధ్యక్షులు నాయకులు, పాల్గొన్నారు.

## మహాశక్తి చైతన్య రథాన్ని ప్రారంభించిన బత్యాల

టిడిపి మేనిఫెస్టో పై గ్రామీణ మహిళలకు అవగాహన

విశాలాంధ్ర -రాజంపేట: రాజమహేంద్రవరం మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో లో ప్రకటించిన ప్రతి పథకాలను గ్రామీణ మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో మహాశక్తి చైతన్య ప్రచార రథాలను చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు తెలిపారు. గురువారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి సంబంధించిన మహాశక్తి ప్రచార చైతన్య రథాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో రాణించేందుకు, పేదవారిని మహారాజులు చేసేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ముఖ్యంగా మహిళలకు చంద్రబాబు ప్రకటించిన వరాలు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయబోతున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో మహిళలకు గుర్తింపు రావడానికి కారణం తెలుగుదేశం పార్టీ యేని చెప్పారు. ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా జగన్ నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. మద్యపానం నిషేధం చేస్తానని చెప్పి మాట మార్చాడని, జగన్ బటన్ నొక్కిన డబ్బులు పడడం లేదని మండిపడ్డారు, జగన్ ఫేక్ ముఖ్యమంత్రిగా అని, అబద్ధాలకోరని ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 రోజులపాటు 75 నియోజకవర్గాల్లో 7000 గ్రామాల్లో 20 లక్షల మందిని కలిసి మహాశక్తి పథకాల గురించి వివరిస్తామని చెప్పారు. వాహనాల ద్వారా వివిధ వర్గాల మహిళలను కలిసే విధంగా కార్యాచరణ రూపొందించామని తెలిపారు మహాశక్తి పేరిట నాలుగు పథకాలను మహిళల కోసం ప్రకటించారని చెప్పారు ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59 ఏళ్ల వయసుగల మహిళలకు ప్రతినెల 1500 రూపాయలు చొప్పున వారి ఖాతాల్లో వేస్తామని చెప్పారు ఒక ఇంట్లో ఎంతమంది మహిళలు ఉంటే అందరికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు .ఒక్కొక్కరికి సంవత్సరానికి 18 వేల రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలలో 90 వేల రూపాయలు ఆడబిడ్డలకు ఖాతాలకు చంద్రబాబు వేస్తారని చెప్పారు. అదేవిధంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 15000 చొప్పున వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆడబిడ్డలు మహిళలు జిల్లాలో ఎక్కడ ప్రయాణం చేయాలన్న ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే విధంగా పథకం ప్రవేశపెట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, డాక్టర్ సుధాకర్, మంద శ్రీనివాసులు, రాము యాదవ్, టిడిపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో బీమా జమ చేయడానికి స్వాగతిస్తున్నాం

విశాలాంధ్ర - పులివెందుల: చీని రైతుల ఖాతాలో బీమా జామచేయదాన్ని స్వాగతిస్తున్నట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చినీ రైతులకు ఇన్సూరెన్స్ ఈ నెల 8 వ తారీఖు ప్రకటించినప్పటికీ, రైతుల ఖాతాలోకి నేటికీ జమచేయకపోవడంతో, రైతు సాధక బాధలు తెలిసిన వ్యక్తిగా ఆయన వెంటనే రైతులకు భీమా చెల్లించాలని టిడిపి పులివెందుల అసెంబ్లీ ఇన్ ఛార్జి బి టెక్ రవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో కలిసి ముఖ్యమంత్రి మీద చెక్కు బౌన్స్ కేసు పెడతామని చెప్పడంతో ప్రభుత్వం దిగివచ్చి చీని రైతులక ఖాతా లలో డబ్బు జమచేసిందన్నారు అనునిత్యం రైతుల సమస్యలపైన అవగాహన వుండి సమస్యల పట్ల స్పందిస్తున్న బి.టెక్ రవికి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కడప పార్లమెంట్ రైతు విభాగ అధ్యక్షులు బాలసోమి రెడ్డి, అలాగే నియోజకవర్గ రైతు అధ్యక్షులు కమటం నాగభూషన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగ కార్య దర్శి రమణా రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఆటో కార్మికులకు కేటాయించిన స్థలాలపై కబ్జాదారుల జులుం

మంత్రి శిలాఫలకం ధ్వంసం

విశాలాంధ్ర-పీలేరు: ఆటో కార్మికులకు కేటాయించిన స్థలాలపై కబ్జాదారుల జులుం చేసి మంత్రి శిలాఫలకని ధ్వంసంచేసి నిర్మాణాలను కూడ ధ్వంసం చేశారు.పీలేరు కు చెందిన బిస్మిల్లా ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బోదేశ వల్లి మరియు ఆటో కార్మికులు సంయుక్తంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. తక్షణమే స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 1074-3 సర్వే నెంబర్ గల భూమిలో మంత్రి చేతుల మీదుగా పీలేరు ఆటో కార్మికులు సుమారు 35 కుటుంబాలకు స్థిర నివాసాన్ని ప్రభుత్వ భూమిని వారి స్థలాల కొరకు మంజూరు చేయించారు.అంతేకాకుండా ఆటో కాలనీ కీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి స్వయంగా బోరు మంజూరు కేటాయించి అలాగే కరెంటు కూడా ఏర్పాటు చేశారు.దీంతో పెద్దిరెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి,ఎంపీ మిథున్ రెడ్డికి పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డికి వైసిపి నాయకులకు ఆటో యూనియన్ కార్మికులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతేకాకుండా తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి కూడా ఆటో కాలనికి కేటాయించిన స్థలాలను చూశారు. ఈ నేపథ్యంలో కొంతమంది కబ్జాదారులు స్వయాన రాష్ట్ర మంత్రి శంకుస్థాపన చేసిన ఆటో కార్మికులకు కేటాయించిన స్థలాలను , శిలాఫలకాలు ధ్వంసం చేసి నిర్మాణంలో ఉన్న కాలనీ ఇళ్లను కూడా కూల్చి వెళ్లారు. ఈ సందర్భంగా బోదేశ వల్లి మాటలాడుతు తమ నాయకు లు రాష్ట్ర మం త్రి పెద్దిరెడ్డి రామ చం ద్రా రెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి,పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రా రెడ్డి చేతుల మీదుగా ఇచ్చిన ఆటో కార్మికులు కు ఇచ్చిన స్థలాలపై కబ్జాదారులు ఇలా చేస్తే, సమాజం ఎటు వైపు పోతుందో అర్థం కావడం లేదని వా పోయారు.ఈ నేపథ్యంలో ఆటో యూనియన్ నాయకుడు బోధేశవల్లితో పాటు ఆటో కార్మికులు స్థానిక పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా స్వయాన రాష్ట్ర మంత్రి చేతులమీదుగా ఇచ్చిన ఆటో కార్మికులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఆటో కార్మికులు కోరారు.